# ఒక పరలోకము వంటి గృహము

నాలుగు వివాహ ప్రసంగములు

జాక్ పూనెన్

క్రిస్టియన్ ఫెలోషిప్ చర్చ్, హైదరాబాద్.

* 3rd Edition (April - 2016)

©ఈ పుస్తకము తప్పుగా వాడబడకుండునట్లు కాపీ రైటు చేయబడినది.
రచయిత అనుమతి లేనిదే అనువదించుట కాని
తిరిగి ముద్రించుట కాని చేయకూడదు.

Translated From :

***A Heavenly Home***

By

*Zac Poonen*

40, Dacosta Square, Wheeler Road Extn,
Bengaluru - 560 084.

**తెలుగు ప్రతులకు:**

**Christian Fellowship Church**

H.No. 12-2-827/19, Kanthi Nagar Colony,
Mehdipatnam, Hyderabad - 500 028.
Cell No : 92904 94324

www.cfcindia.com/telugu e-mail : cfchyderabad@gmail.com

మా నలుగురు కుమారులు

సంజయ్, సంతోష్, సందీప్ మరియు సునీల్

మరియు

వారి భార్యలు మా నలుగురు కుమార్తెలు

కేథీ, మేఘన్, లారా మరియు అనుగ్రహ లకు

వారి యొక్క కృతజ్ఞత కలిగిన తల్లిదండ్రులైన

జాక్ మరియు ఆనీ పూనెన్ చే

అంకితము చేయబడినది

# విషయసూచిక


పేజి

**1. భూమిపై ఒక పరలోక గృహము ..................................... 5**

**2. మీ వివాహములో మూడు విశేషములు ఎంచుకొనండి ........ 15**

**3. ఏదేను వనము వంటి వివాహము .................................. 27**

**4. గృహము – దేవుని కొరకు ఒక పరిశుద్ధ స్థలము ............... 35**

## అధ్యాయము - 1

# భూమిపై ఒక పరలోక గృహము

**(నా పెద్ద కుమారుడు (సంజయ్ కేథీల) వివాహములో ఇవ్వబడిన సందేశము)**

నా పెద్ద కుమారుని యొక్క వివాహంలో మాట్లాడుట నాకు ఎంతో సంతోషకరమైన విషయం. ఈ రోజు కొరకు మేము ఎన్నో సంవత్సరముల నుండి ఎదురు చూచుచున్నాము.

ద్వితీయోపదేశ కాండము 11:18-21లో నుండిన ఒక మాటను సంజయ్ కేథీలతో నేను ఈ వాక్యము పంచుకోవాలని కోరుచున్నాను. అక్కడ దేవుడు ***"కాబట్టి మీరు ఈ నా మాటలను మీ హృదయంలోను, మీ మనస్సులలోను ఉంచుకొని.....అలాగు చేసిన యెడల వారి దినములను భూమికి పైగా ఆకాశము నిలుచునంత కాలము విస్తరించును"*** (మీ దినములు భూమిపై పరలోకము వలె నుండును కింగ్ జేమ్స్ వెర్షన్).

**"మీ దినములు భూమిపై పరలోకము వలె నుండును"** అనునది ఎంత చక్కని మాట.

పరలోకపు దినములు ఎట్లుండునో ఆలోచించండి. అక్కడ గొడవలు లేక పోరాటములు ఉండవు కాని కేవలము సమాధానము సంతోషమే ఉండును. మరియు అన్నిటికంటె పైగా ప్రతి చోట ప్రేమ ఉండును. అటువంటి యింటిని మీరు కలిగియుండవచ్చును. ప్రతిదినము పరలోకములో ఒక దినమువలె ఉండిన అనుభవము గల యింటిని మీరు కలిగి యుండవచ్చును. ప్రతి గృహము అట్లుండవలెననేది దేవుని ఉద్దేశ్యమై యున్నది.

బైబిలు, ఆదాము హవ్వలు వివాహముతో ప్రారంభమై క్రీస్తు మరియు ఆయన జనులైన సంఘము యొక్క వివామముతో ముగియుచున్నది.

దేవుడు మొదటి వివాహమైన ఆదాము హవ్వల వివాహము జరిగించినప్పుడు, వారి దినములు భూమిపై పరలోకపు దినములవలె ఉండవలెనని ఆయన కోరుకొనెను. వారి మొదటి గృహము - ఏదేను ఒక పరదైసు వలె ఉండును. కాని సాతాను వచ్చి వారి గృహమును నరకమువలె మార్చివేసెను. ఇప్పుడు లోకమంతా ఈనాడు నరకమువలె ఉండిన గృహములు మనము కలిగియున్నాము.

అయితే దేవునికి స్తోత్రము, అదే కథకు ముగింపు కాదు. అక్కడ ఏదేను వనములో, ఆదాము పాపము చేయగానే, సాతాను కల్పించిన సమస్యను పరిష్కరించుటకు ఏ విధముగా తన కుమారుని పంపించుటకు దేవుడు వాగ్దానము చేసెనో బైబిలు మనకు చెప్పుచున్నది. అక్కడే సాతానుకు వ్యతిరేకముగా దేవుడు ఎల్లప్పుడు మన పక్షమున ఉండును అనే గొప్ప సత్యమును చూచుదుము. ఆదాము యొక్క పాపమునుబట్టి దేవుడు భూమిని శపింపక ముందు, సాతాను తలను నలుగగొట్టే సంతానము స్త్రీ ద్వారా వచ్చునని ఆయన ఆదాము హవ్వలకు చెప్పెను. దాని తరువాత మాత్రమే, దేవుడు వారి యొక్క శిక్షను తెలిపెను.

సాతాను వచ్చి పరిస్థితులను గలిబిలి చేసినా, దేవుడు సాతానుకు వ్యతిరేకముగా వారి పక్షమున ఉండెనని ఆదాము హవ్వలు తెలుసుకొనవలెనని దేవుడు కోరుకొనెను. సాతాను ఏ ఇంటిలో ఏమి చేసినా, గృహములను విడుదల చేసే పనిలో దేవుడు ఉన్నాడు. మన గృహములు ఈ భూమిపై పరలోకములో రోజులు వలె ఉండవలెననే ఆయన అసలైన ప్రణాళికలోనికి మన గృహములను తీసుకొని రావలెనని ఆయన కోరుచుండెను. అందువలన ఇప్పుడు క్రీస్తు వచ్చి యున్నాడు మరియు విడుదల కార్యము పూర్తి అయ్యెను, ఇప్పుడు మనలో ప్రతి ఒక్కరికి నిజమైన అవకాశము ఉన్నది.

## తయారీదారుని యొక్క సూచనలు

కొంత కాలము క్రితము నేనొక డిజిటల్ కేమెరా కొంటిని, దానికి ముందు నేను సామాన్యమైన ఫిల్మ్ రోల్ కేమెరాను వాడియుంటిని. అయితే ఈ ఖరీదైన డిజిటల్ కేమెరా వాడినప్పుడు చిత్రములు బాగుగా కాక అంతకు ముందుకంటే ఘోరముగా వచ్చియుండుట గమనించితిని. అవి గజిబిజిగా వచ్చినవి కాని నేను అనుకొనినట్లు రాలేదు. ఎంతో సొమ్ము పెట్టి కొనిన తరువాత కేవలము చెత్తబుట్టలోనికి పారవేయతగిన చిత్రములు మాత్రము వచ్చుచుండెను – అనేక వివాహములు అట్లే ఉన్నవి.

అలా ఎందుకయ్యింది? తయారీ దారుని సూచనలు చదువక పోవుటవలన అట్లయ్యింది. ప్రతి ఖరీదైన సామాగ్రితో పాటు తయారీ దారుని సూచనలు అనే చిన్న పుస్తకము ఇవ్వబడుట మనకు తెలియును. వివాహమును ఏర్పాటు చేసిన దేవుడు ఏ సూచనలను ఇవ్వకుండా మనలను విడిచిపెట్టుట సాధ్యమైన విషయమా? అలా అయ్యుండదు. ఆయన మనకు సూచనలు ఇచ్చియుండును. మనము ఆ సూచనలను పాటించక పోవుటవలన

(నేను డిజిటల్ కేమేరా విషయములో చేసినట్లు) మన వివాహములు గలిబిలి అయిపోయి, చూచుటకు బాగుండక చెత్త బుట్టలో పడవేయుటకు తగినట్లుగా ఉన్నవి.

అందువలన నా డిజిటల్ కేమెరా తయారీదారుడు యిచ్చిన పుస్తకమును చదివి దానిని ఉపయోగించు ఆ సూచనలను ఖచ్చితముగా పాటించును. ఆ కేమేరాను తయారుచేసిన వానికంటె నాకు ఎక్కువ తెలియుననే ధైర్యం చేయలేక పోయాను. అటువంటి ఆలోచన కలిగి యుండుట బుద్ధిహీనతగా యుండును. కాని వివాహ విషయములో దేవుని నుండి వినుటకంటె మనస్తత్వ వైద్యులు మరియు మానవ ఆచారములు వినుటవలన శ్రేష్టమైన వివాహ జీవితములను కలిగియుండవచ్చుననుకొని “తయారీ దారుని యొక్క సూచనలు” పట్టించుకొనని బుద్ధిహీనత అనేకులలో కనబడుచున్నది.

దేవుడు వివాహ విషయములో చాలా స్పష్టమైన సూచనలను యిచ్చి యుండెను. నేను చివరకు నా డిజిటల్ కెమేరా తయారీ దారుని సూచనలను పాటించినప్పుడు నేను తీసిన ఫోటోలు చాలా చక్కగా వచ్చినవి మరియు వివాహ విషయములో భార్య, భర్త తయారీ దారుని సూచనలు పాటించునప్పుడు సరిగా అదే జరుగును.

లోకములో వివాహము గూర్చి తయారీదారుని సూచనలు ఉండిన ఒకే ఒక పుస్తకము బైబిలు. నా వివాహము జరుగక ముందు ఎన్నో సంవత్సరముల నుండి నేను దానిని చదువుట ప్రారంభించితిని. మరియు నేను, నా భార్య మా వివాహము జరిగినప్పటినుండి దానిని కలిసి చదువుచుంటిమి. అందువలన మా యొక్క 37 సంవత్సరముల వివాహ జీవితములో ***“భూమిపై పరలోకపు దినములు”*** అనగా ఏమిటనే దానిని మేము కొంచెము రుచి చూచితిమి.

సువార్త యొక్క సందేశము, మనము రెండు పరలోకములు కలిగి యుండవచ్చును అనేది  ఒకటి ఇప్పుడే, ఈ భూమిపై మన రోజులు పరలోకములో గడుపు దినములవలె ఉండవచ్చును, మరియు చివరగా క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు భౌతికమైన పరలోకమును అనుభవించవచ్చును.

దానికి వేరుగా రెండు నరకములున్నవి – ఒకటి ఇప్పుడు ఇక్కడ మరియు రెండవది నిత్యత్వములో. మనలను దాని నుండి రక్షించుట కొరకు ప్రభువైన యేసు క్రీస్తు వచ్చియుండెను.

## పునాది

సంజయ్ మరియు కేథీ రెండంతస్తుల భవనములో నివసింపబోవుచున్నారు. దానిని మనము వివాహము గూర్చిన ఒక దృశ్యమువలె చూడవచ్చును. ఆ భవనమునకు మొదటి మరియు రెండవ అంతస్థు నిర్మింపబడిన ఒక పునాది మొదటిగా ఉండినది.

ఏ యింటికైనా ఎంతో ప్రాముఖ్యమైనది పునాది. ప్రతి వివాహమునకు అన్నిటికంటె మొదట అవసరమైనది కూడా ఒకమంచి పునాది. మన యెడల దేవుని యొక్క పరిపూర్ణమైన మరియు షరతులు లేని ప్రేమ మంచి వివాహమునకు పునాదియై యున్నది. దేవుని యొక్క షరతులు లేని ప్రేమ గూర్చిన సత్యము బైబిలు అంతటిలో నుండిన గొప్ప సత్యము. చివరకు మనము మన జీవితములను పొరపాట్లతో, తప్పిదములతో మరియు వైఫల్యములతో పాడుచేసికొనినను మన యెడల దేవుని ప్రేమ ఎప్పటికిని మారదు.

దేవుడు ఆయన ప్రేమగూర్చి మనకు చెప్పవలెనని అనుకొనినప్పుడు, ఒక క్రొత్తగా జన్మించిన బిడ్డపై తల్లికి ఉండిన ప్రేమ గూర్చిన ఉదాహరణను ఉదహరించారు. ఒక తల్లి తన బిడ్డ యొద్దనుండి తిరిగి ఏమీ ఆశించదని మనకు తెలియును.

దానికి వేరుగా టెలివిజన్‌లలో, సినిమాలలో చూపించే ప్రేమ స్వార్థపూరితమైన ప్రేమ. ఒక యౌవ్వనస్థుడు ఒక అమ్మాయిని "ప్రేమిస్తున్నానని" చెప్పును కాని అతడు అతడి యొక్క సంతోషము కొరకు ఆమె నుండి ఏదో కోరుకొనును మరియు ఆమె కూడా అతడి నుండి ఆమె కొరకు ఏదో కోరుకొనును.

దేవుని ప్రేమ దానికి వేరైనది. అది ఒక క్రొత్తగా జన్మించిన బిడ్డపై తల్లి కుండిన ప్రేమ వంటిది. తల్లి బిడ్డ నుండి ఏ ఒక్క విషయమును ఆశించదు. వాస్తవానికి, ఆమె యొక్క చిన్న బిడ్డ ఆమెకు ఏమీ ఇవ్వలేదు. ఈ భూమిపై తల్లి ప్రేమ ఎంతో నిస్వార్థమైనది. ఆ ఉదాహరణను దేవుడు యెషయా 49:15లో, మన యెడల ఆయన ప్రేమను గూర్చి వివరించినప్పుడు – అది పూర్తిగా నిస్వార్థమైనదిగా ఉండి, తిరిగి దేనిని ఆశించనిదిగా యుండినటువంటిదని ఆయన మనకు వివరించినప్పుడు ఉపయోగించిరి. ఒక తల్లివలె దేవుడు తన బిడ్డల కొరకు సేవచేయును మరియు బాధ పొందును. ఒక తల్లి తన రోగగ్రస్థుడైన తన బిడ్డను ఎట్లు చూచుకొనునో నీవు చూచావా? దేవుడు మనలను అట్లే ప్రేమించును.

మీ ఇరువురి యెడల దేవుని యొక్క పరిపూర్ణమైన ప్రేమ గూర్చి మీరు తెలిసికొని యుండుట మీ క్రొత్త గృహమునకు కావలసిన పునాది. ఆ పునాదిపై మీ రెండు అంతస్తులను మీరు నిర్మించవచ్చును. మీలో ఎవరికి వారు వ్యక్తిగతముగా దేవుని ప్రేమలో స్థిరపడక పోయినట్లయితే మీ మధ్య ఎన్నో సమస్యలు వచ్చును.

మనకు వచ్చే ఎన్నో సమస్యలు మనకుండిన అభద్రతా భావమువలన అని నేను ఒప్పింపబడితిని. మన పరలోకపు తండ్రి యొక్క షరతులు లేని ప్రేమ యందు మనము భద్రతను కనుగొనలేదు. మన పరలోక తండ్రి ప్రేమ యందు మనము భద్రముగా లేనప్పుడు, యితరులను మనము ప్రేమించవలసినట్లుగా ప్రేమించలేము. మన సంబంధములలో అసూయ, పోటీఆత్మ మరియు ఎన్నో యితర సమస్యలు వచ్చును. కాని మనము దేవుని ప్రేమలో ఒకసారి స్థిరపర్చబడినట్లయితే(భద్రపరచడినట్లయితే), మనము స్వేచ్ఛ పొందుదుము మరియు మనము నిర్మించుట ప్రారంభించవచ్చును.

## మొదటి అంతస్తు

యేసు ప్రభువును గొప్ప ఆజ్ఞ ఏది అని ఒకరు అడిగినప్పుడు, ఆయన రెండు గొప్ప ఆజ్ఞలున్నవి ఒకటి కాదు అని జవాబిచ్చెను. మొదటిది ఒకరు పూర్ణ హృదయముతో, పూర్ణ మనసుతో మరియు పూర్ణశక్తితో దేవుని ప్రేమించుట, మరియు రెండవది ఆయన మనలను ప్రేమించినట్లు మనము యితరులను ప్రేమించుట అనునవి.

మరియు అవి మన యింటి యొక్క రెండు అంతస్తులుగా ఉన్నవి. నీవు మొదటి అంతస్తు కట్టకుండా రెండవ దానిని కట్టలేవు. చాలా మంది అదే పొరపాటు చేయుదురు – వారు వారి హృదయమంతటితో మొదట దేవుని ప్రేమించకుండా మొదట యితరులను ప్రేమించుటకు ప్రయత్నింతురు. వారు తయారీ దారుని సూచనలను చదువలేదు – మరియు అందువలన యితరుల యెడల వారి ప్రేమ కొద్ది కాలములోనే ఎండిపోవును, యితరులను మనము ప్రేమించవలసిన విధముగా ప్రేమించుటకు ముందు మొదట మనము దేవుని ప్రేమింపవలసి యున్నది.

దేవుడు ఆదాము హవ్వలను సృష్టించినప్పుడు వారిరువురిని ఒక్కసారి తయారు చేయలేదు. ఆయన కావాలని అనుకొనినట్లయితే అట్లు సులువుగా చేయగలిగి యుండేవారు. ఆయన ఒకదానికి బదులు రెండు మట్టి ముద్దలు తీసుకొని యుండేవారు మరియు ఒకేసారి

పురుషుని మరియు స్త్రీని తయారు చేసి వారిరువురిలోనికి ఊపిరిని ఊది యుండేవారు. కాని ఆయన ఆదామును ఒక్కడినే ఎందుకు తయారు చేసారు? ఎందుకనగా ఆదాము తన యొక్క కళ్ళు తెరవగానే చూచే మొదటి వ్యక్తి హవ్వ కాక దేవుడై యుండాలని! తరువాత దేవుడు ఆదామును నిద్రపోనిచ్చెను. ఎందువలన? కేవలము తన ప్రక్కటెముకను తీయుటకు కాదు. దేవుడు హవ్వను ఆ తోటలో వేరొక మూలన తయారు చేసెను, అక్కడ ఆమె కళ్ళు విప్పినప్పుడు, ఆమె చూచిన మొదటి వ్యక్తి దేవుడు, ఆదాము కాదు. ఆదాము ఉండినట్లు కూడా ఆమెకు తెలియదు. ఆమె దేవునినే మొదట చూచినది.

ఆదాము హవ్వలకు దేవుడు బోధించుటకు కోరుకొనిన మొదటి పాఠము అది: "మీ దేవుడనైన నేను మీ జీవితములలో ఎల్లప్పుడు మొదటిగా ఉండవలెను" అనునది. మనందరము కూడా నేర్చుకొనవలసిన మొదటి పాఠము అది.

చెక్కలను అంటించే పేరు పొందిన ఫెవికాల్ అనే జిగురు గూర్చి మీరు విని యుందురు. దానికి సంబంధించిన ప్రకటనను ఒకసారి నేను చూచాను. అందులో రెండు చెక్క ముక్కలు ఫెవికాల్‌తో అంటించబడి యుండెను. వాటిని రెండు ఏనుగులు విడదీయునట్లు లాగుచున్నవి. ఆ రెండు ఏనుగులు ఆ రెండు అంటింపబడిన చెక్క ముక్కలను విడదీయలేక పోయినవి. ఒక నిజమైన క్రైస్తవ వివాహము, భర్త మరియు భార్య మధ్యన క్రీస్తు పట్టుకొని ఉండినట్లయితే అట్లే యుండును. ఆ భార్యాభర్తలను భూమిపై కాని ఆకాశమందుకాని ఉండిన ఏ శక్తి కూడా ఒకరి నుండి ఒకరిని విడదీయలేదు. అయితే భార్యాభర్తల మధ్య క్రీస్తు మొదటివాడుగా మరియు వారిని కలిపియుంచే వాడుగా లేనట్లయితే, అటువంటి వివాహము కేవలము రెండు చెక్కముక్కలు వాటి మధ్యను ఎటువంటి జిగురు లేకుండా ఒక దాని దగ్గర ఇంకొక దానిని ఉంచినట్లుండును. ఎవరు వాటిని విడదీయకుండానే అవి విడిపోయి పడిపోవును. ఈ దినాలలో మనము ఎన్నో విడాకులను చూచుటలో ఆశ్చర్యమేమీలేదు. ఆ దంపతులు వారి వివాహ దినమున, ఒకరినొకరు లోతుగా ప్రేమించుకొన్నారని నిజముగా ఊహించుకొని యుండిరి. కాని క్రీస్తు వారి జీవితములలో ప్రభువుగా ఉండనందున వారు గ్రహించనిదేమంటే వారిది స్వార్థపూరితమైన ప్రేమ. ఆ విధముగా కొన్ని నెలల తరువాత, వారు ఒకరి నొకరు కొట్టు కొంటూ యుందురు.

***"ఒకరి నొకరు ప్రేమించు కొనవలెను"*** అనునది చక్కని, ఎంతో ఎక్కువగా ఉపయోగించే మాట. కాని నీవు మొదట దేవుని ప్రేమంచనట్లయితే, దానిని నీవు నిజముగా

చేయలేవు. క్రీస్తు నీ వ్యక్తిగత జీవితమునకు ప్రభువు కానట్లయితే నీ భాగస్వామిపై ప్రేమలో కడవరకు కొనసాగలేవు.

కాని నీవు ఒకసారి మొదటి అంతస్తు నిర్మించినట్లయితే – అది దేవుని ప్రేమించినట్లయితే – అప్పుడు నీవు రెండవ అంతస్తును నిర్మించవచ్చును – అది యితరులను ప్రేమించవచ్చును.

## రెండవ అంతస్తు

ఒకరినొకరు ప్రేమించుట గూర్చి మూడు విషయములను చెప్పవలెనని అనుకొనుచున్నాను.

మొట్టమొదటగా, ***ప్రేమ మెచ్చుకొనుటను తెలియజేయును***. వివాహ జీవితము గూర్చి ఒక పూర్తి పుస్తకమును దేవుడు బైబిలులో చేర్చెను అది పరమగీతము. వివాహమైన దంపతులందరు దానిని ఒకరికొకరు చదువుకొనవలెను. భార్యభర్త ఒకరితో ఒకరు ఎట్లు మాట్లాడు కొనవలెనని అత్యున్నతమైన దేవుడు ఉద్దేశించెనో చూచుట ఆశ్చర్యము కలుగజేయును మరియు ఆ పుస్తకము బైబిలులో యితర పుస్తకముల వలె ప్రేరేపింపబడి వ్రాయబడినది.

భార్యభర్తలుగా మనమందరము ఒకరినొకరు మెచ్చుకొనుట తెలుసుకొనునట్లు ఆ పుస్తకములో కొన్ని భాగములు మీ కొరకు నేను చదువుదును. మెచ్చుకొను విషయము వచ్చేసరికి మనందరము పిసినిగొట్లుగా యుందుము. విమర్శించుటకు మనము త్వరపడు వారుగా యుందుము, కాని మెచ్చుకొనుటకు చాలా నెమ్మదిగా ఉందుము. మనము జనుల వైపు చూచి వారిలో ఎన్నో తప్పులెంచుదుము. అది మానవ నైజము. మరియు దానిని బట్టియే నేరారోపణ చేయువాడైన సాతాను మనలో కాలు మోపును. దానికి వేరుగా మనము ఒకరిని చూచి వారిలో మెచ్చుకొన దగినది చూచినప్పుడు మనలో దేవుడు కాలు మోపుటకు వీలగును. మనలో ప్రతి ఒక్కరు ఈ విషయములో మన పద్ధతి ఎట్లున్నదో పరీక్షించుకొనవచ్చును.

పరమగీతములో భర్త ఏమి చెప్పుచున్నాడో చూడండి (ఇంగ్లీషు మెసేజ్ బైబిలు తర్జుమా)

*"నీవు సౌందర్యవంతురాలవు, ఓ నా ప్రియురాలా! తల నుండి కాలివరకు పోల్చలేని సౌందర్యవంతురాలవు మరియు ఏ అవలక్షణము లేనిదానవు. నీవు నా ఊహలలో కనబడునంత సౌందర్య వంతురాలవు. నీ స్వరము నెమ్మది కలుగజేయునది మరియు నీ ముఖము కోరదగినది. నా ప్రియమైన స్నేహితురాలా, నీవు అంతరంగమందు మరియు బాహ్యముగాను నీ సౌందర్యము పరిపూర్ణమైనది. నీవు పరదైసు వంటి దానవు".*

(దీనిని నేను చెప్పుటలేదు. ఇదంతా లేఖనములలో ఉన్నది).

*"నీవు నా హృదయమును బంధించితివి. నీవు నా వైపు చూడగా నేను ప్రేమలో పడిపోతిని. నా వైపు నీవు చూచిన ఒక్క చూపుతో నేను ఏమి చెయ్యలేని విధముగా ప్రేమలో పడిపోతిని. నా హృదయము ఎగిరి పోయినది. ఓ! నిన్ను చూడగానే నాలో భావాలు మరియు రేకెత్తించే కోర్కెలు వచ్చుచున్నవి. మరొకరికి నేను పనికి రాకుండా పాడైపోతిని".*

(ప్రతి భర్త విషయములో ఇది నిజమవ్వవలెనని నేను ఎంతగానో కోరుకొనుచున్నాను).

*"ఈ భూమిపై నీవంటి వారు ఎప్పుడూ లేరు, ఎప్పుడూ ఉండరు. పోల్చుటకు వీలుకాని స్త్రీ నీవు".*

(ఇక్కడ దేవుడు పద్యమువలె చెప్పుటకు కొంత అనుమతి నిచ్చెను. శాస్త్రపరమైన ఖచ్చితత్వము కాదు, కాని భర్త ఎట్లనుకొను చుండెనో ఇక్కడ ఉన్నది).

ఇప్పుడు భార్య చెప్పుచున్నది వినండి. ఇది ఆమె యొక్క స్పందన.

*"ఓ, నా ప్రియుడా, నీవు అందగాడివి! నీ వంటివారు పదివేలలో ఒకరుందురు. నీవంటి వారెవ్వరూ లేరు! నీవు బంగారము నీవు పర్వతతుల్యుడవు. నీ మాటలు ఆదరించునని మరియు అవి ధైర్యము నిచ్చునని, నీ మాటలు ముద్దువలె నుండును మరియు నీ ముద్దులన్నీ మాటలే. నీలో ప్రతీది నన్ను సంతోషపర్చును. నీవు నన్ను పూర్తిగా పులకరింప చేయుదువు! నేను నీ కొరకు ఆశగొని యున్నాను మరియు నిన్ను ఎంతగానో కోరుకొనుచున్నాను. నీవు లేక పోవుట నాకు ఎంతో బాధాకరము. నేను నిన్ను చూడగానే, నా చేతులు నీ చుట్టువేసి నిన్ను గట్టిగా పట్టుకొందును. నిన్ను నేను వెళ్లనీయను, నేను నీ దానను మరియు నీవు నావాడవు మరియు నీవు నా ఒకే ప్రియుడవు మరియు నీవు నా ఒకే పురుషుడవు".*

అటువంటి మాటలను దేవుడు లేఖనాలలో ఎందుకు ఉంచెను? ఎందుకనగా దేవుడు ఆయనే ఒక ప్రేమికుడు కాబట్టి.

సంజయ్ కేథీలు అటువంటి ప్రేమికులుగా ఉండండి. మీరు ఒకరినొకరు అట్లు ప్రేమించు కొనవలెనని దేవుడు కోరుచున్నాడు. ఆ విధముగా మీరు ఒకరి నొకరు మెచ్చుకొనుట నేర్చుకొని నట్లయితే ఈ భూమిపై మీ దినములు పరలోకములో దినముల వలె నుండును.

ఈ విషయములో యేసు ప్రభువు మనకు గొప్ప మాదిరిగా ఉన్నారు. జనులను మెచ్చుకొనునప్పుడు ఆయన ఎంత ధారాళముగా మాటలు ఉపయోగించేవారు.

ప్రేమ గురించి రెండవ విషయము: ***ప్రేమ క్షమించుటలో త్వరపడును***. ప్రేమ నిందించుటకు నిదానించును, కాని క్షమించుటకు త్వరపడును. ప్రతి వివాహములో భార్య భర్తల మధ్య సమస్యలుండును. కాని ఆ సమస్యలను అట్లే ఉంచినట్లయితే, అవి తప్పక చికాకులు తెచ్చును. గనుక క్షమించుటకు త్వరపడండి మరియు క్షమాపణ అడుగుటకు త్వరపడండి. దానిని చేయుటకు సాయంత్రము వరకు వేచియుండకండి. నీ కాలిలో ఒక ముల్లు ఉదయమున గుచ్చుకొనినట్లయితే, దానిని వెంటనే తీసివేయుదువు. సాయంత్రము వరకు నీవు వేచి చూడవు. నీవు నీ భాగస్వామిని బాధపెట్టినట్లయితే, నీవు ఆమెను లేక అతడిని ఒక ముల్లుతో పొడిచినట్లే, వెంటనే దానిని తీసివేయి. వెంటనే క్షమాపణ అడుగు మరియు క్షమించుటకు వేగిరపడు.

మరియు చివరగా, ***ప్రేమ తన భాగస్వామితో కలిసి పనిచేయుటకు వేగిరపడును*** అంతేకాని ఒంటరిగా కాదు. సాతాను హవ్వను తోటలో శోధించుటకు వచ్చినప్పుడు, "నేను నిర్ణయము తీసుకొనుటకు ముందు నా భర్తను మొదట సంప్రదించనివ్వు" అని ఆమె చెప్పినట్లయితే మానవుని చరిత్ర ఎంత వ్యత్యాసముగా ఉండియుండేది". అప్పుడు ఎంత వ్యత్యాసమైన కథగా ఉండి యుండేది.

లోకములో సమస్యలన్ని ఒక స్త్రీ నిర్ణయము తీసికొనుటకు ముందు ఆమెకు సంప్రదించుటకు ఒక తోడును దేవుడు యిచ్చినా, ఆమె స్వంతముగా నిర్ణయము తీసుకొనుట వలన వచ్చియున్నవని జ్ఞాపకముంచు కొనండి.

నిజమైన ప్రేమ పనులను కలిసిచేయును. ఒక్కరి కంటే ఇద్దరు యుండుట ఎప్పుడు శ్రేష్టమైనది.

చివరగా పరమ గీతము 8వ అధ్యాయము 6,7 వచనములు చదివెదము.

***"ప్రేమ యొక్క అగ్నిజ్వాల తన ముందున్న దానినంతటిని దహించి వేయును. నదీ ప్రవాహములు దానిని ఆర్పలేవు. యదార్థమైన ప్రేమను కొనలేము. అది బజారులలో దొరకదు"*** (ఇంగ్లీషు మెసేజి బైబిలు తర్జుమా).

దేవుని ప్రేమ మాత్రమే అట్లుండును. అందువలననే ఈ ప్రేమ 6వ వచనములో ***"యెహోవా పుట్టించు జ్వాల"*** అని పిలువబడెను.

దేవుడు మాత్రమే అటువంటి ప్రేమను ఇవ్వగలడు.

సంజయ్ కేథీ, అటువంటి ప్రేమను ఒకరి యెడల ఒకరికి ఇమ్మనమని దేవుని అడగండి.

దేవుడు మీ ఇరువురిని దీవించును గాక ఆమేన్.

## అధ్యాయము - 2

# మీ వివాహములో ఎంచుకొనవలసిన మూడు విషయములు

### (సంతోష్ (నా రెండవ కుమారుడు) మరియు మేఘన్ వివాహములో యివ్వబడిన సందేశము)

దేవుడు మనకు ఒకే ఒక పుస్తకమును యిచ్చి యుండెను. మనము నిజముగా దానిని నమ్మినట్లయితే, జీవితములో ప్రతి విషయము గూర్చి సూచన కొరకు ఆ పుస్తకములో చూచుదుము. దేవుడు మానవులకు వివాహ వ్యవస్థను ఏర్పరచెనని బైబిలులో చదువుదుము. ఆయనే మొదట దాని విషయము ఆలోచించెను మరియు ఆయన స్త్రీ పురుషులను ఒకటిగా కలియవలెనను కోరిక కలిగియుండునట్లు సృష్టించెను. మరియు ఒక వివాహమైన దంపతులు ఏ విధముగా జీవించవలెననే హెచ్చరికలను మరియు సూచనలను యిచ్చెను.

ఆదికాండము 3వ అధ్యాయములో మనము ఆదాము హవ్వల వివాహము విషయము చదువుదుము. దేవుడు వారిని వివాహములో జతపరచిన వెంటనే ఆయన వారిని అందమైన తోటలోనికి పంపెను. మూడు విషయములు అక్కడ తోటలో జరిగెను. దేవుడు మానవుని కొరకు ప్రణాళిక చేసిన సంతోషకరమైన వివాహము మీకు కావలెనంటే, సంతోష్ మరియు మేఘన్ మరియు వివాహమైన దంపతులందరు మూడు విషయములను ఎంచుకొనవలెను.

జనులు లేఖనములను చదవకపోవుట వలన, మరియు చాలా మంది చదివినా, దంపతులుగా దేవుడు వారిని సరిగా ఎట్లు జీవించమనుచుండెనో ధ్యానించక పోవుట వలన ఈ భూమిపై అటువంటి సంతోషకరమైన వివాహములను అరుదుగా చూచెదము.

దేవుడు ఆదాము హవ్వలను తోటలోనికి పంపినప్పుడు, ఆయన వారికి ఎంతో స్వేచ్ఛను యిచ్చినా, ఆయన ఒక విషయములో ఆటంకము కలుగజేసెను. ఒక చెట్టు నుండి తినకూడదని నిషేధించెను. దానికి ఒక కారణము ఉన్నది. ఎంచుకొనకుండా ఎవరూ దేవుని కుమారునిగా కాలేరు. వ్యక్తిగతముగా ఎంపిక చేసికొనకుండా ఎవరూ పరిశుద్ధులుగా కాలేరు. కనుక దేవుడు ఆదామును తోటలోనికి పంపినప్పుడు, ఆదాముకు ఎంచుకొను అవకాశమును యివ్వకపోయి యుండినట్లయితే, ఆదాము దేవుడు ఉద్దేశించిన కుమారుడుగా ఎప్పటికీ కాలేడు. మనము ఎంచుకొనే ఎంపికలు, మన నిత్యత్వమునకు మరియు ఈ భూమిపై జీవితమునకు ఎంత ప్రాముఖ్యమైనవో మనము గ్రహించము.

దేవుడు మనకిచ్చిన గొప్ప బహుమతులలో ఒకటి ఎంచుకొనే శక్తి. ఆయన ఆ శక్తిని ఎప్పుడూ ఎవరి యొద్దనుండి తీసివేయడు. నీవు దేవుని కుమారునిగా ఉండుటను ఎంపిక చేసి కొనవచ్చును లేక నీ కొరకు నీవు జీవించుటకు ఎంపిక చేసికొనవచ్చును. అయితే నీవు ఏది ఎంచుకొనినా, నీ జీవితపు చివరన, నీవు ఎంచుకొనిన దానికి పర్యవసానములను నీవు కోయవలసి యున్నది.

***"మనుష్యుడు ఏమి విత్తునో, దానిని కోయును"*** అని బైబిలు చెప్పుచున్నది. ***"మనుష్యులు ఒకసారే మృతి పొందవలెనని నియమింపబడెను. ఆ తరువాత తీర్పు జరుగును"*** అని కూడా వ్రాయబడెను. అయితే దేవుడు ఆ చివరి దినాన మనుష్యులను ఏ కారణము లేకుండా తీర్పు తీర్చడు. ప్రతి మానవుడు చేసికొనిన ఎంపికలను బట్టి ఆయన తీర్పులుండును.

ఈ నియమము వివాహముల విషయములో కూడా యుండును. నీకు సంతోషకరమైన వివాహ జీవితము కావలయునా లేక దౌర్భాగ్యమైనది కావలయునా? అది ఎంచుకొనాల్సినది నీవు, దేవుడు కాదు. ఆదాము తన జీవితమును సాతానుకు లోబరుచుకొనవలెనా లేక దేవునికా అనేది ఎంచుకొనవలసి యుండెను.

గనుక, సంతోష్ మరియు మేఘన మీ వివాహములో మీరు ఎంచుకోవలసిన మూడు విషయముల గూర్చి మీతో మాట్లాడవలెనని కోరుచున్నాను.

మీ యందు మీరు కాక దేవునిలో మధ్యగా యుండుడి:

మొట్ట మొదటగా మీ జీవితములో అన్నివిషయములలో దేవునిలో(దేవుడే సర్వమై) కేంద్రముగా నుండుటకు ఎంచుకొనండి.

ఏదేను వనములో రెండు వృక్షములుండెను, అవి రెండు విధములైన జీవిత విధానములకు ప్రతినిధులుగా నుండెను. జీవవృక్షము, మానవుడు తీసుకొను ప్రతి నిర్ణయము దేవుడు కేంద్రముగా నుండి దేవుడే సర్వములో సర్వముగా నుండిన జీవితమునకు సూచనార్థముగా యున్నది. మరియొక ప్రక్క మంచి చెడుల వివేకము నిచ్చు వృక్షము, స్వార్థపూరిత జీవితమునకు సూచనార్థముగా యున్నది; అక్కడ మానవుడు దేవునితో సంప్రదించకుండా ఏది మంచి ఏది చెడు అనేది తనకు తానే నిశ్చయించు కొనునట్లుగా ఉండును. దేవుడు ఆదాము హవ్వలను ఆ తోటలోనికి పంపి వారితో, **"ఈ రెండు మార్గములలో ఏ మార్గమున మీరు జీవించుటకు కోరుకొందురు"** అని చెప్పినట్లుగా యున్నది. ఆదాము దేనిని ఎంచుకొనెనో మనందరకు తెలియును. అతడు తనకు తానే కేంద్రముగా నుండిన జీవితము జీవించుటకు కోరుకొనెను.

లోకములో మన చుట్టూ మనము చూచే దౌర్భాగ్య స్థితి, విచారము మరియు నరహత్యలు మరియు ప్రతివిధమైన యితర ఘోరమైన పరిస్థితులు మానవుడు తనకు తానుగా ఏది మంచి మరియు చెడు అనేది ఎంచుకొను నిర్ణయము తీసుకొనుట వలన వచ్చియున్నది. దేవుడు తనకు చెప్పుటను అతడు యిష్టపడలేదు. ప్రతి సంతోషము లేని వివాహమునకు –చివరకు క్రైస్తవులలో కూడా కారణమదే. ఎంతోమంది క్రైస్తవులు వారి కొరకే వారు జీవించుచున్నారు మరియు వారు విత్తిన దానిని వారు కోయుచున్నారు.

దేవుడు ఆదామును సృష్టించినప్పుడు అతడు భూమిని ఏలవలెనని ఉద్దేశించెను. ఆదాము రాజుగా ఉండుటకు సృష్టించబడెను. అంతేకాని దాసునిగా ఉండుటకు కాదు. మరియు హవ్వ ఆదాము ప్రక్కన రాణిగా యుండుటకు దేవుడు ఉద్దేశించెను. కాని ఈనాడు ఏమి చూచుచున్నాము? స్త్రీ పురుషులు ప్రతిచోట బానిసలుగా ఉండుచున్నారు, వారి కోర్కెలకు మరియు ఈ భూమిపై నుండిన నాశనమగు వాటికి వారు బానిసలుగా ఉండుచున్నారు.

దేవుడు ఈ భూమిని సృష్టించినప్పుడు ప్రతిది అందముగా సృష్టించాడు. నిషేధించబడిన చెట్టు కూడా అందముగా ఉండేది. ఆదాము హవ్వలు ఆ చెట్టు ముందు నిలుచున్నప్పుడు వారు ఒక ఎంపిక చేసుకొనవలసి వచ్చినది. వారు దేవుడు చేసిన అందమైన వాటిని ఎంచుకొనవలెనా లేక దేవునినే ఎంచుకొనవలెనా అనునది?

మనమందరము ప్రతిదినము తీసుకొనవలసిన నిర్ణయము అది. మన జీవితము మనలోనే కేంద్రముగా నుండినట్లయితే, మనము దేవుణ్ణి కాక, దేవుని యొక్క వరములు (ఆయన సృష్టించిన వాటిని) గూర్చి వెదుకులాడుదుము. గృహములలో వచ్చు ఎక్కువ గొడవలు దేవునికి బదులుగా సృష్టించబడిన వాటిని భార్యాభర్తలు ఎంచుకొనుట వలన వచ్చును, వారి యొక్క ఎంపికకు తగిన పర్యవసానములను వారు కోయుదురు. వారు శరీరాను సారమైన దానిని విత్తినందున వారు భ్రష్టత్వమును కోయుదురు. మానవుడు తన సృష్టికర్తను కాక సృష్టింపబడిన వాటిని కోరుకొనుట చేత అతడు బానిసగా మారెను.

ఈ బానిసత్వము నుండి మనలను విడుదల చేయుటకు యేసు ప్రభువు వచ్చెను. మానవుడు ఈనాడు ధనము యొక్క శక్తికి, అనైతిక లైంగిక సంతోషమునకు, ఇతరుల యొక్క అభిప్రాయములకు, మరియు అనేకమైన ఇతర విషయములకు బానిసయ్యెను. అతడు స్వేచ్ఛగా లేదు. దేవుడు అతడిని పక్షిరాజు వలె ఆకాశమందు ఎత్తుగా ఎగురునట్లు సృష్టించెను.

కాని మానవుడు తన కోపమును అదుపు చేయలేక, తన నాలుకను అదుపు చేయలేక, తన మోహపు చూపులు అదుపు చేయలేక గొలుసులతో బంధింపబడి ఉన్నట్లుగా చూచుదుము. యేసు ప్రభువు వచ్చినది కేవలము మన పాపముల కొరకు మరణించుటకు మాత్రమే కాదు, మనమలను ఈ బానిసత్వము నుండి విడదల చేయుట కొరకు కూడా వచ్చియుండెను.

సంతోష్ మేఘన్ ఆదాము ఎంచుకొనిన ఎంపికను ఎంచుకొనుటను మీరు తిరస్కరించి నట్లయితే మరియు మీరు దేవునితో "ప్రభువా, మా స్వంతము అనేది ఎప్పుడూ మా జీవితములో కేంద్రముగా నుండదు. నీవు మాత్రమే మాకు కేంద్రము. మా జీవితములలో ప్రతి దానికి నీవు కేంద్రము అని చెప్పినట్లయితే, మీకు ఎంతో సంతోషకరమైన వివాహ జీవితము ఉంటుందని మీకు చెప్పవలెనని కోరుచున్నాను.

దేవుడు వెలుగు మరియు దేవుడు ప్రేమ అని బైబిలు చెప్పుచున్నది. దేవుని ప్రేమ ఆయన యొక్క వెలుగైయున్నది. ఒక చీకటి గదిలో వెలుగు యొక్క శక్తి చీకటిని తరిమి వేయును. దేవుని యొక్క శక్తి అటువంటిది. దేవుని యొక్క శక్తి లేకుండా, ఆయన ప్రేమ లేకుండా ఉండిన జీవితము కేవలము చీకటి మాత్రమే.

భూమిపై మన జీవితమంతా ప్రతీదీ ప్రేమ చట్టముతో పరిపాలింపబడే నిత్యత్వములో రాజ్యమునకు సిద్ధపరిచి పరీక్షించే శిక్షణా కాలమైయున్నది. దేవుడు ఇప్పుడు మనలను తీసుకువెళ్ళే ప్రతి పరిస్థితి మరియు సంఘటనను మనము ప్రేమ చట్టములో జీవించుచున్నామా అనే ఒక్క విషయమును పరీక్షించుట కొరకు ఆయన చేత ఏర్పాటు చేయబడినది. అందువలననే దేవుడు మన జీవితములో ఎన్నో పరీక్షలను మరియు కష్టములను అనుమతించును. దేవుడు మహోన్నతుడు అందుచేత ఈ భూమిపై మన జీవితము ఏ యిబ్బందులు లేకుండా ఉండేటట్లు చేయగలడు. కాని దేవుడు ఆయన యొక్క గొప్ప జ్ఞానముతో మనము ప్రేమించుటను నేర్చుకొను అవకాశముగా యిబ్బందులను ఏర్పాటు చేసెను. మన స్వార్థపరత్వమును మనము జయించి మన జీవితమును ప్రేమ మాత్రమే నడిపించునట్లు నిశ్చయించుకొనినట్లయితే, దేవుడ ఆయన యొక్క రాబోవు రాజ్యములో పరిపాలకులుగా ఉండునట్లు మనలను సిద్ధము చేయగలడు. దాని గూర్చి మనమిప్పుడు ఆలోచించవలసి యున్నది. లేక పోయినట్లయితే దేవుడు ఈ భూమిపై మనకు యిచ్చిన అవకాశములను పోగొట్టుకొని, మనము నేర్చుకొనవలసిన దానిని ఎప్పటికీ నేర్చుకొనని విషయమును నిత్యత్వములో తెలిసికొందుము.

కనుక మీ వివాహములో మీరు ఎంపిక చేసుకొనవలసినది యిది. మీరు ప్రేమ చట్టమును బట్టి జీవించుదురా? లేక స్వార్థపరత్వముతో జీవించుదురా? దేవుడు మీ జీవితమునకు కేంద్రముగా నుండినట్లయితే, మీరు చెప్పే మరియు చేసే ప్రతి విషయమును ఆయన ప్రేమ నడిపించును.

## ఒకరినొకరు అంగీకరించండి అంతేకాని ముసుగులు ధరించవద్దు

నేను చెప్పదలచుకొనిన రెండవ విషయం ఇది: ఒకరినొకరు అంగీకరించండి మరియు ఏ విధమైన ముసుగులు ధరించవద్దు.

పాపము రాక ముందు, **"ఆదాము హవ్వలు దిగంబరముగా ఉండి వారు సిగ్గు ఎరుగక యుండిరి**. వారు ఒకరి యెడల ఒకరు నిజాయితీతో నుండి దాచుకొనుటకు ఏమీ లేకుండా యుండిరి కాని వారు పాపము చేయగానే పరిస్థితులు మారిపోయినవి. వెంటనే వారు అంజూరపు ఆకులతో వారిని కప్పుకొనిరి. వారెందుకు అట్లు చేసిరి? ఆ తోటలో వారిని రహస్యంగా దాగి ఉండుట చూచు వారు లేరు మరియు వారు జంతువుల నుండి వారిని వారు కప్పుకొనుట లేదు. అటువంటప్పుడు వారిని వారు అంజూరపు ఆకులతో కప్పుకొను అవసరము ఎందుకు కలిగినది. వారు ఒకరు నుండి ఒకరు కప్పుకొనుచుండిరి.

మనము ఒకరి నుండి ఒకరు కప్పుకొనుట పాపము యొక్క ఒక ఫలితమై యున్నది. జనులందరు బాగుగా లేవనుకొనిన వారి శరీర భాగములను దాచుదురు. వాటి యొక్క వివరములు యితరులకు తెలిసినట్లయితే వారు సిగ్గు పడుదురు. అందుచేత వారు మారు రూపము కలిగించే ముసుగులు ధరించుదురు. వారు లోపల దౌర్భాగ్యముగా, ఓడిపోయి యుండినా పైకి చూచుటకు ఏ చింత లేనట్లుగా, నిమ్మళముగా మరియు సంతోషముగా ఉండినట్లు కనపరచుకొందురు.

మీ వివాహ సమయంలో మీరు ఒకరి విషయంలో ఒకరు ఎలా ఉందురో అట్లే యుందుమని ఎప్పుడూ మారు రూపమైన ముసుగులు ధరించుకొనమని నిర్ణయించుకొనవలెను. లేనిదానిని ఉన్నట్లుగా చూపకూడదు మరియు అంజూరపు ఆకులు ఉండకూడదు.

తనను గూర్చి పూర్తిగా ఇతరులకు తెలిసినా కూడా తనను ప్రేమించే వ్యక్తిని కనుగొనుట గూర్చిన ఆశ ప్రతిఒక్కరి హృదయములో నుండును. మనకు ఇతరులతో నుండిన చేదు అనుభవాలను బట్టి మనము ముసుగులు ధరించుదుము. మన గురించి ప్రతి

విషయము తెలిసినట్లయితే జనులు మనలను అంగీకరించరని మనకు తెలియును. కనుక వారు మనలను అంగీకరించునట్లు మనము వారి యెదుట వారి కిష్టమైన విధముగా యుందుము. ఇది క్రైస్తవులలో కూడా యదార్థమై యున్నది. యేసు ప్రభువు ఈ భూమిపై నుండినప్పుడు, అనేకమంది మతాసక్తి కలిగిన వారు ముసుగులు వేసికొనుట గమనించారు. అందువలననే ఆయన వారికి సహాయం చేయలేక పోయారు.

ఈ రోజున మీరిరువురు ఒక నిర్ణయము చేసికొనవలెనని నేను కోరుచున్నాను – అది ఎప్పుడును ముసుగు ధరించకుండా ఉండి ఎల్లప్పుడు ఒకరినొకరు ఎలా ఉంటే అట్లు అంగీకరించు వారుగా ఉండవలెను. సంతోష్, నీవు మేఘన్‌లో తప్పులు చూచినప్పుడు ఆమెను అంగీకరించగలవా? మేఘన్, నీవు సంతోష్‌లో తప్పులు చూచినప్పుడు అతడిని అంగీకరించగలవా?

దేవుని గూర్చిన అద్భుత విషయమేమిటంటే ఆయన మనందరిని మనము ఉన్నట్లుగానే అంగీకరించెను. దేవుడు నిన్ను అంగీకరించుటకు ముందు నీవు కొంత మారాలి అని చెప్పే మతము తప్పుడు మతము. యేసు ప్రభువు అటువంటి మతముతో రాలేదు. మనము ఎలా ఉంటే అలాగే మనలను దేవుడు ప్రేమించును అనే సందేశముతో ఆయన వచ్చెను. మనకు మనముగా మనము మారలేమని దేవునికి తెలియును. అందువలన ఆయన మనలను మనము ఉండిన స్థితిలోనే స్వీకరించును. మరియు ఆయన మనలను మార్చుకొనును. సంతోష్, మేఘన్, **"క్రీస్తు మిమ్ములను స్వీకరించినట్లు మీరును ఒకరినొకరు స్వీకరించుకొనవలెను"** అని బైబిలు మిమ్ముల నిరువురను అడుగచున్నది.

కొంతకాలము క్రితము ఈ విషయమునకు సంబంధించిన ఒక వ్యాసమును నేను చదివాను. అది వ్రాసిన వాని పేరు నాకు గుర్తులేదు. అందులో ఇలా ఉన్నది.

***"జీవితము గుండా వెళ్లుచున్న మనందరము 'దాగుడు మూతలు' ఆట ఆడుచున్నాము. మన గూర్చి మనము సిగ్గుపడుట చేత మనము ఒకరి నుండి ఒకరు దాగుకొనుచున్నాము. మనలో నివసించుచుండిన నిజమైన వ్యక్తిని ఇతరులు చూడకుండునట్లు మనము ముసుగులు ధరించుకొందుము. మనము ఒకరినొకరు మన యొక్క ముసుగుల ద్వారా చూచుదుము, దానిని "సహవాసము" అను పేరుతో పిలుచుదుము. జనులకు మనము స్థిరముగా మరియు కలవరము లేకుండా యున్నామను అభిప్రాయము కలుగజేయుదుము కాని అది ఒక ముసుగు***

*మాత్రమే. ఆ ముసగు క్రింద మనము గలిబిలి, భయము కలిగియుండి ఒంటరి వారుగా యుందుము. ఇతరులు మన గూర్చి తెలుసుకొందురని మనము భయపడుదుము. ఇతరులు మనలో ఉండిన నిజమైన వ్యక్తిని చూచినట్లయితే, వారు మనలను తిరస్కరించుదురని మరియు బహుశా మన గూర్చి నవ్వుదురని, మరియు వారి నవ్వులు మనలను చంపునని భయపడుదుము. గనుక మనము లేనిది ఉన్నట్లుగా చూపించే ఆట ఆడుదుము అనగా ధైర్యముగా మరియు నమ్మకముతో ఉండినట్లు కనబడుదుము. కాని లోపల చిన్న పిల్ల వలె వణుకుతూ ఉందుము. మన జీవితమంతా ఒక కనబరచుకొనేదిగా ఉండును. మనము ఇతరులతో మాట్లాడుతూ మరియు హాస్యమాడుతూ ఉందుము, వారికి మన గూర్చిన ప్రాముఖ్యత లేని విషయములను చెప్పుచూ మన లోపల నిజముగా దు:ఖపడుచున్న దాని గూర్చి ఏమీ చెప్పము".*

మనము యితరులచే అంగీకరింపబడవలెనని, అర్థము చేసికొనబడవలెనని మరియు ప్రేమింపబడవలెనని ఎంతగానో ఆశపడుదుము. కాని మన అనుభవములో, మనము ఇతరులకు మనకు మనము యదార్థముగా తెలియజేసుకొనినప్పుడు, వారు మనలను తిరస్కరించుటను కనుగొంటిమి. మన గూర్చి అంతా తెలిసినా మనలను అంగీకరించు వారి కొరకు మనము వెదుకుచుంటిమి. కాని మనకెవ్వరూ దొరకలేదు. మనము నూతనముగా జన్మించిన క్రైస్తవలు ప్రేమ గూర్చి మాట్లాడుట విని, వారొక వేళ మనలను అంగీకరించుదురేమో అని హృదయములో ఆశకలిగి యుందుము. కాని మనము వారితో కలిసినప్పుడు వారు కూడా ముసుగులు ధరించి యుండుటను చాలా త్వరగా తెలిసికొందుము. అంతేకాకుండా వారు మనలో తప్పులు ఎంచుదురు.

*దీనికి పరిష్కారమేమిటి? మనము ఎలా ఉంటే అట్లు దేవుని చేత అంగీకరింపబడి ప్రేమింపబడియున్నామని మనము చూడవలసి అవసరమున్నది. దేవుడు ప్రేమయై యున్నాడు. దేవుని ప్రేమను అనుభవించుట మనలను ధైర్యవంతులుగా చేయును. అప్పుడు మనము నటించవలసిన అవసరము లేదు. అప్పుడు మనము దేవునితోను మరియు మనుష్యులతోను మనము ఎలా ఉంటే అలా ఉండవచ్చును. దేవుని ప్రేమ ఎప్పుడు మనలను ఏమైనా చెయ్యమని బలవంతము చేయదు. దేవుడు మనలో ఉండిన అసంపూర్ణమైన వాటన్నిటిని గుర్తించి యుండెను అయినప్పటికిని మనలను ఖండించకుండా అంగీకరించెను. మరియు వేరొక ప్రక్క మనలను పరిపూర్ణులుగా చేయవలెనని కోరుచుండెను. అయినను మనలో ఉన్న వాటన్నిటిని చూచి మరియు తెలుసుకొని యుండి కూడా, మనము దేవుని చేత అంగీకరింపబడుచున్నామని*

***తెలియుట క్రైస్తవ జీవితమునకు వేరుయై (మూలము) యున్నది. యేసుప్రభువు మనకు యివ్వవలెనని ఉద్దేశించిన సమృద్ధియైన జీవితము (జీవము) ఇదే.***

***దేవుని ప్రేమను తెలిసికొనుట మనము ఇతరులచే అంగీకరింపబడవలెననే కోర్కెను కూడా శాశ్వతముగా పోగొట్టును. మనము ధైర్యముతో నింపబడుదుము. మనలో నుండిన అపరాధ భావన పోవును మరియు మన భయములన్ని త్రోలివేయబడును. మనము కొన్నిమార్లు ఒంటరిగా ఉండవచ్చును, కాని ఎప్పుడూ ఒక్కరము కాదు, ఎందుకనగా దేవుడు మనలను ఎప్పుడు విడువను ఎడబాయను అని వాగ్దానము చేసెను.***

మన వివాహ భాగస్వామి అంతరంగములో నుండి తను అంగీకరింప బడవలెననే కోర్కె మొఱ్ఱ పెట్టుచుండును. గనుక మన భాగస్వామి మాటలాడే మాటలకు మాత్రమే కాక, బయటకు పలుకబడని మాటలకు, ఎప్పుడూ బయటకు చెప్పబడిన హృయములో నుండిన మౌన మాటలకు నీ చెవి నిచ్చుట ఎంతో ప్రాముఖ్యమైన విషయము.

మనలను మనల్నిగా దేవుడు అంగీకరించెను అను విషయమును కూడా మనము అంగీకరించక పోవుట ఎంతో విషాదకరమైనది. అందువలన మనము ఆయన యొద్ద నుండి కూడా దాగుకొందుము. ఆదాము హవ్వలు అదే చేసారు. వారు చెట్టు వెనుకకు పారిపోయి దేవుని నుండి దాగుకొనుటకు ప్రయత్నించారు.

దేవుని చేత అంగీకరింపబడిన సంతోషమును వారికి వారు తెలిసికొనక పోవుట చేత అనేక మంది భార్యాభర్తలు ఒకరినొకరు ప్రేమించుకొనలేరు. వారికి మతము ఉండును కాని క్రీస్తు ఉండరు. సాతాను యొక్క అనేకమైన కుతంత్రములలో ఒక్కటేమిటంటే, జనులకు క్రీస్తు లేని క్రైస్తవ మతము నిచ్చుట, అప్పుడు వారింకను దౌర్భాగ్యముగా నుందురు. అనేకులు అటువంటి మతము నుండి తొలగిపోవుదురు. ఎందుకనగా అది నిజమైన క్రైస్తవ్యము కాదు. క్రీస్తే నిజమైన క్రైస్తవ్యము.

యేసుక్రీస్తు కేంద్రముగా నుండిన ప్రతి గృహము సమాధానకరమైన గృహముగా యుండును. ఆ గృహములో భర్త భార్య ఒకరినొకరు అర్థము చేసికొనువారుగా యుందురు, వారిరువురిని దేవుడు అంగీకరించెనను వాస్తవమును నమ్ముట చేత మరియు ఆ విషయములో స్థిరముగా నుండుట చేత వారు ఒకరినొకరు అంగీకరించు కొనెదరు. అటువంటి యింటిని మీరు కట్టవలెను.

ఆయన మిమ్మును బట్టి సంతోషించు వారుగా కాక, మీరు వికారముగా మరియు పాడైపోయి యుండినప్పుడు, మీరు చెడుగా నుండి నప్పుడు, ఆయనకు మీరు సంతోషము కలిగించువారుగా కాక నొప్పిని కలిగించువారుగా నుండినప్పుడు యేసుప్రభువు మిమ్మును ప్రేమించిరి. ఇప్పుడు మీరు అదే విధముగా, స్వేచ్ఛగా, కారణము ఏమీ చూడకుండా మీ భాగస్వామిని ప్రేమించుటకు దేవుడు మిమ్మును పిలుచుచున్నాడు.

మీరు ఒకరితో ఒకరు జీవించు చుండగా, ఇప్పుడు మీరు చూడనటువంటి తప్పులను ఒకరిలో ఒకరు త్వరలోనే కనుగొందురు. అప్పుడు దేవుడు మిమ్మును అంతా చూచి కూడా అంగీకరించెననే విషయము గూర్చిన ధైర్యము, మీరిరువురు ఒకరినొకరు ప్రేమించుకొనుటకు సహాయము చేయును. దేవుడు ఈ రోజు నీలో నీవే యింకను చూడని విషయములను చూచి యుండినను నిన్ను అంగీకరించెను.

మీరిరువురు ఒకరినొకరు అట్లు ప్రేమించుచుండినట్లయితే, మీరు ఒక్కొక్కరు మీరు దాగుకొనుచుండు ఖైదు గోడలను మీరు విరుగగొట్టుదురు. మీలో ఉండిన దేవుని ప్రేమ ఆ గోడల కంటే బలమైనదై యుండి వాటన్నిటిని నెమ్మదిగా పడగొట్టును. అప్పుడు మీరిరువురు నిజముగా ఒకటిగా అగుదురు.

ఇప్పుడు ఆ వ్యాసములో ముగింపు మాటలు చదువ వలెనని కోరుచున్నాను:

***"నీ దయయు మరియు నీ మృదుత్వము మరియు నీ భాగస్వామి యొక్క భావములను అర్థము చేసికొనుటకు నీవు తగినంతగా చేసిన ప్రయత్నము గూర్చిన వాస్తవము నీ భాగస్వామికి రెక్కలు ఎదుగునట్లు చేయును. అవి మొదట చిన్నవి మరియు బలహీనమైనప్పటికి అవి రెక్కలే కాని నీవు నీ ప్రయత్నమును విడిచి పెట్టనట్లయితే, ఆ రెక్కలు ఎదుగును. గనుక ఒక రోజున మీరిరువురు ఆకాశములో పక్షిరాజు వలె ఎగురుదురు. అట్లుండవలెనని దేవుడు మీ విషయంలో ఉద్దేశించాడు".***

## కలిసి పనులు చేయండి. అప్పుడు మీరు సాతానును ఓడించుదురు

మీరు ఎంచుకొనవలసిన మూడవది కలిసి పనులు చేయవలెననునది. ఆదాము హవ్వలనుదేవుడు ఏదేను వనములోనికి పంపినప్పుడు, దేవుడు వారిని కలిసి పంపెను. కాని సాతాను వారి వెంట వచ్చి హవ్వను వేరు చేసి ఆమెతో ఒంటరిగా మాటలాడెను. ఆదాము

అక్కడ నిలువబడి అతడి భార్య మరణకరమైన ఎంపికను తనకు తానుగా తీసుకొనునట్లు అవకాశమిచ్చెను. అక్కడ అతడు, "ప్రియమైన దానా, ఆగు. దేవుడు మనతో చెప్పినది జ్ఞాపకమున్నది కదా. మనము ఆ చెట్టు నుండి ఫలమును తినకూడదు,' అని చెప్పవలసినది. అతడు అంత మాత్రము చెప్పి యుండినట్లయితే కథ ఎంత మార్పుతో ఉండి యుండేది.

ఎప్పుడైతే భర్త మరియు భార్య ఒకరితో ఒకరికి సంబంధము లేకుండా నిర్ణయములు తీసుకొందురో అప్పుడు ఎన్నో సమస్యలు వచ్చును. సాతానును ఒంటరిగా ఎదురించలేము. మీ జీవితమును మరియు మీ గృహమును గలిబిలి చేయుటకు సాతాను అవకాశములు కొరకు ఎదురు చూచుచుండును. అతడు మొదటగా దాడి చేసినది గృహము మీదనే, ఈనాడు కూడా దాని పైనే దాడి చేయును. యేసు ప్రభువు చెప్పినట్లు, సాతాను దొంగలించుటకు, చంపుటకు మరియు నాశనము చేయుటకు వచ్చియుండెను. అయితే మీరిరువురు కలిసి నిలువబడినట్లయితే, మీరు సాతానును జయించగలరు.

ప్రసంగి 4:9-12 **ఇరువురు ఒకరికంటే శ్రేష్ఠము**, ఒకరు పడిపోయినట్లయితే, వేరొకరు అతడిని లేపును. ఒంటరిగా నిలువబడువాడు దాడి చేయబడును మరియు ఓడిపోవును, కాని యిరువురు ఒకరికొకరు వెనుకగా నిలువబడి జయించవచ్చును. ముగ్గురు యింకను శ్రేష్ఠము, ఎందుకనగా **మూడు పేటల త్రాడు సులువుగా తెగిపోదు** అని చెప్పుచున్నది.

ఈ వచనము మత్తయి 18:18-20లో ఉండిన అద్భుతమైన వాగ్దానమునకు దగ్గరగా సంబంధము కలిగియున్నది. భార్యాభర్తలు ఒకరితో ఒకరు కలిసి యుండవలయునని ఈ వాగ్దానము అడుగుచుండుట చేత, అనేక మంది భార్యాభర్తలు ఈ వాగ్దానమును అడుగలేకపోవుచున్నారు. మాకు వివాహమైన 38 సంవత్సరములలో అనీకు నాకు ఇది ప్రార్థనకు అద్భుతమైన జవాబులు తెచ్చినది కాబట్టి ఈ వాగ్ధానమును మీ ఇరువురికి కూడా అప్పగించవలెనని కోరుచున్నాను.

మీరు ఇరువురు మీ ఆత్మలో ఏకీభవించి మరియు అంగీకరించి నట్లయితే, మీరు దేని గూర్చి అడిగినను యేసు ప్రభువు మీ మధ్య నుండును కాబట్టి (20వ) పరలోకమందున్న తండ్రి మీరు అడిగిన దానిని మీకు అనుగ్రహించును (19వ). మీరు ఇరువురు (యేసు ప్రభువు మీ మధ్యన మూడవ వానిగా) సాతాను యొక్క కార్యక్రమములను బంధించినట్లయితే అవి కూడా బంధింపబడును (18వ). అప్పుడు మీ ముగ్గురు తెగిపోనటువంటి మూడు పేటల త్రాడువలె యుందురు.

దేవుడు మీ జీవితములో ప్రతి సమస్యను పరిష్కరించును. మానవుడు పరిష్కరించలేనటువంటి లెక్కకు మించిన సమస్యలను మీరు ఎదుర్కొనవచ్చును. కాని దేవుడు పరిష్కరించలేని సమస్య ఏమీ లేదు. అయితే దేవుడు మీ సమస్యలను పరిష్కరించ వలెనంటే మీరిరువురు ఒకటిగా ఏకమవ్వవలెను. గనుక ప్రతిదానిని కలిసి చేయండి.

నీవు నీ భాగస్వామిని బాధించావని గ్రహించిన వెంటనే ఒకరినొకరు క్షమించుకొనండి. వేచి యుండవద్దు. క్షమించమని వెంటనే అడగండి. ఎంత ఖర్చయినా ఐకమత్యమును కాపాడుకొనండి. దీని కొరకు ఈ లోకములో నీవు ఏది పోగొట్టుకొనినా ఫర్వాలేదు. మీ ఐకమత్యమును కాపాడుకొనండి, అప్పుడు మీరు ప్రార్థించినప్పుడు, దేవుని నుండి జవాబులు త్వరగా పొందుదురు. మరియు సాతాను మీ గృహములోనికి ఎప్పుడును ప్రవేశింపలేదు. అది దేవుని వాగ్దానము.

ముగింపులో ఇంకొక విషయము చెప్పుదును; మీ వివాహ జీవితములో ప్రేమలో లేని ప్రతి మాట మరియు పని ఒకరోజున నాశనమైపోవును.

మీలో ఉండిన దేవుని ప్రేమ ప్రతి కష్ట పరిస్థితిని జయించగలుగునట్లు చేయును. అది మూసి యుండిన తలుపులను తెరుచును మరియు గోడలను బ్రద్దలు కొట్టును. మీరు ఈ దేవుని ప్రేమను వెదకి వెంటాడినట్లయితే, ఈ లోకమంతటిలో మీ వివాహము ఎంతో సంతోషకరమైనదిగా యుండును.

సరియైన వ్యక్తిని ఎంచుకొనుట సరిపోదు. అది మీరు ఇప్పటికే చేశారు. ఇప్పుడు మీరు సరియైన ఎంపికలను జీవితమంతా ఎంచుకొనవలెను.

ఈ ప్రేమ గూర్చిన సిద్ధాంతమును మీరు మీ జీవితములలో ఈ దినమున తీసుకొనినట్లయితే మీ వివాహ జీవితమునకు మీరు యిచ్చే చక్కని ప్రారంభముగా యుండును. మరియు మీరు ఈ మార్గములో ప్రతిదినము నడచుట కొనసాగించినట్లయితే దేవుని యొక్క ప్రేమ అన్ని విషయములను జయించునని మరియు అది ఎప్పటికి విఫలమవ్వదని భక్తి లేని ఈ తరము వారికి రుజువు చేయుదురు. మరియు దేవుడు మీ జీవితము ద్వారా మహిమ పొందును.

మీ గృహము ప్రభువు కొరకు ఒక గొప్ప సాక్ష్యముగా యుండవలెనని నేను ప్రార్థించుచున్నాను, మీరు వినిన ఈ మాటలు కేవలము మాటలుగా ఉండకుండ, అవి మీ జీవితములో శరీరముగా మారి, తద్వారా మీ గృహము ఇతరులకు వెలుగుగా యుండవలెనని ప్రార్థించుచున్నాను.

లోకమంతా అవసరతలో నుండిన జనులతో నిండియున్నది. దేవుడు మీ జీవితములో పనిచేయగలిగనట్లయితే ఆయన ప్రేమను మీ ద్వారా ప్రత్యక్షపర్చుటకు మిమ్ములను వాడుకొనును, నా మాటలు గుర్తించుకొనండి. ఈ లోకములో మీ చుట్టూ ఉండిన అనేక అవసరతలో నుండిన గృహములకు సహాయము చేయుటకు మిమ్ములను ఉపయోగించుకొనును.

దేవుడు మీ ఇరువురినీ దీవించునుగాక. ఆమేన్.

## అధ్యాయము - 3

# ఏదేను వనము వంటి వివాహము

(సందీప్ (నా మూడవ కుమారుడు) మరియు లారాల యొక్క వివాహములో ఇవ్వబడిన సందేశము)

మొదటి వివాహము ఏదేను వనములో దేవుని చేత జరిపింపబడినది. గనుక ఇక్కడ ఈ వివాహములో మనమధ్యన అటువంటి పరిసరములు ఉండుట మనకు మంచిది. ఏదేను వనము కొంతవరకు మనము ఇక్కడ చూచు తోటవలె ఉండియుండును, కాని అది ఎంతో సుందరమైనది. గనుక మనము ఇక్కడ ఈ వివాహములోకలుసుకొనుట గూర్చి మనము దేవునికి ఎంతో కృతజ్ఞత కలిగి యుందుము.

సందీప్ మరియు లారా, మీకు యెషయా 58:11లో "మీరు నీరు పోయబడిన తోటవలె ఉందురు" అని చెప్పబడిన వాగ్దానమును మీకు యివ్వవలెనని కోరుచున్నాను మరియు **"మీ వివాహము నీరు పోయబడిన తోట వలె యుండును"** అని నేను కూడా చెప్పవలెనని కోరుచున్నాను.

ఆదికాండము 2వ అధ్యాయము "దేవుడైన యెహోవా ఒక తోటను నాటి దానిని సాగుచేయుటకు ఆదాము హవ్వల నుంచెను" అని చెప్పబడినది. అయితే దేవుడు ఆదాము హవ్వలకు సాగు చేయుటకు వేరొక తోటనిచ్చెను - అది వారిరువురి మధ్య నుండిన ఒకరితో ఒకరి సంబంధము. ఆ తోటను వారు సాగు చేయలేదు. సాతాను వారి మధ్యకు వచ్చునట్లు వారు అనుమతించారు.

దేవుడు ఈ రోజున మీ ఇరువురికి సాగుచేయుటకు ఒక తోటను ఇచ్చాడు. ఒక తోట నిర్లక్ష్యము చేయబడినట్లయితే, చాలా సులువుగా ఒక అరణ్యముగా మారిపోవును. సామెతలు 24:30-34లో, ఒక బద్దకస్తుని యొక్క అటువంటి తోట అరణ్యముగా మారుట గూర్చి చదువుదుము. అనేక వివాహములలో అట్లే జరుగుచున్నది. అయితే మీకు అట్లు ఎప్పటికీ జరుగనవసరములేదు. మీ ఇరువురకు దేవుని యొక్క వాగ్ధానము: మీ వివాహము నీరు పోయబడిన తోటవలె ఉండును అనునది.

ఈ దినమున నేను వాక్యమందు కనబడిన మూడు వనములను గూర్చి మాటలాడవలెనని కోరుచున్నాను.

1. ఏదేను వనము

2. గెత్సెమనే మరియు కల్వరి వనము

3. పెండ్లి కుమారుని యొక్క వనము (పరమ గీతము లోనిది).

పాపము ఒక వనములోనికి వచ్చినది. రక్షణ కూడా ఒక వనములోనికి వచ్చినది. మరియు మీ వివాహము క్రీస్తును మహిమపరిచేదిగా ఒక వనముగా ఉండవచ్చును.

## ఏదేను వనము

పాపము ఏ విధముగా ఆ తోటలోనికి వచ్చినది? అది ముఖ్యముగా ఆదాము హవ్వలకు ఉండిన రెండు తప్పుడు వైఖరిల మూలముగా అట్లు జరిగినది.

మొదటిది గర్వము. వారికి దేవునికంటె ఎక్కువ తెలుసునని అనుకొన్నారు. వారు దేవునికి అవిధేయత చూపించి తప్పించుకొని పోవచ్చుని తలంచారు. ఈనాడు కూడా లోకములో అనేకమంది జనులు అదేవిధముగా అనుకొందురు.

రెండవది స్వార్థము. ఆ చెట్టు ఫలమును తినినట్లయితే వారికొరకు వారేమైనా పొందుదుమేమోనని వారు ఆలోచించిరి. **"స్త్రీ ఆ వృక్ష ఫలమును చూచినప్పుడు, అది మంచిదిగా యుండి ఆమె కోర్కెను సంతృప్తిపరిచి ఆమెను జ్ఞానవంతురాలిగా చేయునట్లు కనబడెను"** అని చెప్పబడినది.

గర్వము మరియు స్వార్థము పాపమునకు ప్రారంభముగా యున్నవి. మరియు అవి రెండు ఈనాడు మానవజాతిలో అన్ని పాపములకు మూల కారణముగా ఉన్నవి. మరియు ఇవి అనేక రూపములలో కనబడును.

ముఖ్యముగా, మానవుడు తనకు తానే ముఖ్యమైనవాడుగా ఉండి దేవునికి వేరుగా స్వేచ్ఛా జీవితమును జీవించవలెనని కోరుకొనెను. పాపము ఆవిధముగా వచ్చియున్నది.

## గెత్సెమనే మరియు కలువరి వనము

పాపము ఒక వనములోనికి వచ్చెను. యేసుప్రభువు మన రక్షణను కూడా ఒక వనము లోనే సంపాదించెను.

చాలామందికి గెత్సెమనే వనము గూర్చి మాత్రమే తెలియును. కాని యేసుప్రభువు సిలువ వేయబడినది కూడా ఒక వనములోనే అనియు అలాగే పాతిపెట్టబడినది కూడా ఒక వనములోనే అని వారికి తెలియదు. యోహాను 19:41 **"ఆయన సిలువ వేయబడిన చోట ఒక తోట ఉండెను. మరియు ఆ తోటలో ఎవరును ఉంచబడని ఒక క్రొత్త సమాధి ఉండెను"** అని చెప్పుచున్నది.

యేసుప్రభువు ఒక తోటలో అప్పగింపబడెను. ఆయన ఒక తోటలో సిలువ వేయబడెను. ఆయన ఒక తోటలో పాతిపెట్టబడెను మరియు ఒక తోటలో ఆయన మృతులో నుండి లేచెను. ఇప్పుడునూ తోటలోనే మీ ఇద్దరికీ రక్షణ లభించినది. ఆ తోటలో యేసు ప్రభువు చేసిన అంతటి యొక్క లాభము ఈనాడు మీది కావచ్చును.

మనము యేసు భూమిమీద జీవించిన జీవితమును చూచినప్పుడు, ఆదాము సంతతిలో నుండిన గర్వము మరియు స్వార్థమును ఖచ్చితమైన వ్యతిరేకతను అందులో మనము చూచుదుము.

క్రీస్తు యొక్క జీవితములో ఆయన తండ్రి ఆయనను చేయమని అడిగిన దేనినైననూ చివరకు సిలువపైన మరణించుటయైనా ఖచ్చితముగా చేయుటకు యిష్టపడిన దీనత్వమును మనము చూచుదుము. ఆయన వెంటనే ఆ మార్గమును ఎటువంటి స్వంత ఇష్టము ఉంచుకొనకుండా ఎంచుకొనెను.

క్రీస్తు ఆయన స్వంత యిష్టమును గూర్చి పట్టించుకొనకుండా నిస్వార్థముగా యితరుల అవసరముల గూర్చి ఆలోచించెను మరియు వారికి సహాయము చేయుటకొరకు ఆయనను త్యాగము చేసికొనుటకు యిష్టపడెను. మీరిరువురు కూడా అటువంటి వైఖరిని కలిగియుండవలెనని ఆయన కోరుచున్నాడు.

## పెండ్లి కుమారుని యొక్క వనము

యేసు మీకు చెప్పవలెనని అనుకొనుచుండిన మూడవ వనము చాలా మంది క్రైస్తవులకు అంతగా తెలియదు. ఈ వనము పరమగీతములో చెప్పబడినది (ఈ గీతము పెండ్లి కుమారుడు మరియు పెండ్లి కుమార్తె, భర్త మరియు భార్యల మధ్యనుండు సంబంధము గూర్చి వివరించును).

పరమగీతము 4:12లో, పెండ్లికుమారుడు, "నా పెండ్లి కుమార్తె అంత:పుర ఉద్యానవనము వంటిది," అని చెప్పుచున్నాడు. ఇక్కడ పెండ్లి కుమారుడైయున్న క్రీస్తు మరియు మనము ఆయన యొక్క పెండ్లి కుమార్తెయై, ఆయన యొక్క ఉద్యానవనమై సంపూర్తిగా ఆయన కొరకు ప్రత్యేకింపబడియున్నాము. ఇది మీరు అన్నిటికంటె మొదట గుర్తింపవలసియున్నది. మీరిరువురు కలసి మీ వివాహములో ఒక ఉద్యానవనమును నాటవలసియున్నది. అయితే ఆ ఉద్యానవనము ప్రాథమికముగా మీ లాభము కొరకు కాదు, లేక చివరకు యితరుల లాభము కొరకు కూడా కాదు, కాని ప్రభువు కొరకు. దీనిని మీరు ఎప్పుడూ మనసులో ఉంచుకొనండి – మీ వివాహము ప్రభువుకు అంత:పుర ఉద్యానవనమువలె యుండవలెను. అప్పుడు మీ కుటుంబము ద్వారా ఇతరులు కూడా దీవింపబడుదురు.

యేసు ప్రభువు బోధించినది ఇదే. ధర్మశాస్త్రమంతటిలో గొప్ప ఆజ్ఞ ఏది అని ఒకరు ఆయనను అడిగినప్పుడు, ఆయన "గొప్ప ఆజ్ఞ నీ పూర్ణ హృదయముతో దేవుని ప్రేమించి నట్లయితే దాని తరువాత నీవలె నీ పొరుగు వానిని ప్రేమింపగలవని" చెప్పెను (మత్తయి 23:36-40 లో నుండి వివరించడమైనది).

మన జీవితము ఎప్పుడూ దేవునితో ప్రారంభము కావలెను. అందుచేతనే దేవుడు ఆదాము హవ్వలను కలసి విడివిడిగా సృష్టించెను. అట్లు చేయుట వలన ఆదాము కన్నులు తెరువగానే అతడు చూచిన మొదటి వ్యక్తి హవ్వ కాక దేవుడై యుండెను. మరియు తరువాత హవ్వ సృష్టింపబడిన తరువాత ఆమె కన్నులు తెరచి చూచినది ఆదాము కాక దేవుడై యుండెను. మీ వివాహము నీరు పెట్టబడిన ఉద్యానవనము వలె ఉండవలెనంటే మీ జీవితములో కూడా ఎల్లప్పుడూ అదే విధముగా యుండవలెను. ప్రతి ఉద్యానవనమునకు వర్షము కావలసియున్నది. మరియు నూతన నిబంధనలో మనకు పరలోకపు వర్షమైన పరిశుద్ధాత్మచే నింపబడు అవకాశమున్నది. మీరు దీని కొరకు హృదయమంతటితో వెదకుమని మిమ్ములను ప్రోత్సహించుచున్నాను. పరిశుద్ధాత్మ చేత నింపబడుట అనగా మీ జీవితములో ప్రతి విషయము పరిశుద్ధాత్మ అధీనము క్రిందకు రావలెనని అర్థము. అందువలన మీ జీవితములను ప్రతి దినము పరలోకపు వర్షమునకు తెరవండి.

తూర్పుదేశముల సంస్కృతికి మరియు పాశ్చాత్యదేశముల సంస్కృతికి ఎంతో వ్యత్యాసముండుటను నేను చూచాను. కాని గర్వము రెండు సంస్కృతిలలో ఒకే విధముగా

యున్నది. తూర్పుదేశ సంస్కృతిలో భారతదేశ వివాహములో "ఇదిగో పెండ్లికుమార్తె వచ్చుచున్నది" అని పాడరు. వారు "ఇదిగో పెండ్లికుమారుడు వచ్చుచున్నాడు" అని పాడుదురు. కొన్ని భారతదేశ వివాహములలో పెండ్లికుమారుడు గుఱ్ఱముపై ఊరేగుచు వచ్చుచుండును, ఎందుకనగా తూర్పుదేశ వివాహములో అతడు ప్రముఖమైన వ్యక్తి. పెండ్లికుమార్తె తక్కువగా ఎంచబడుటచేత ఆమె ఆ గుఱ్ఱము వెనుక నడచుచు వచ్చుచుండును. అది తూర్పు దేశ సంస్కృతి.

పాశ్చాత్య సంస్కృతిలో ఎలాగైనా విషయములు వ్యతిరేకముగా ఉండును. అక్కడ వివాహసమయములో పెండ్లికుమార్తె వచ్చునప్పుడు అందరు లేచి నిలువబడుదురు, గాని పెండ్లికుమారుని కొరకు ఎవరు లేచి నిలువబడరు. ఇక్కడ ప్రాముఖ్యత పెండ్లికుమార్తెకు, "ఇదిగో పెండ్లికుమార్తె వచ్చుచున్నది" అని పాడుదురు.

కాని క్రైస్తవ సంస్కృతిలో అది, "ఇదిగో ప్రభువు వచ్చుచున్నాడు" అని యుండవలెను. తూర్పుదేశ సంస్కృతి మరియు పాశ్చాత్య సంస్కృతి కూడా పాపముచే మలినపరచబడెను. ఒక దానిలో పురుషుడు ప్రాముఖ్యమైన వాడు, రెండవ దానిలో స్త్రీ ప్రాముఖ్యమైనదిగా యుండెను, కాని ప్రభువుకు మొదటిస్థానమిచ్చినప్పుడు, "ఇదిగో ప్రభువు వచ్చుచున్నాడు"! అని నీవు చెప్పుదువు.

ఇంకను తూర్పుదేశ సంస్కృతిలో, "నేను వెళ్ళి ఆమె గూర్చి అడగలేదు. ఆమె యొక్క తండ్రి వచ్చి ఆమె కొరకు నన్ను అడిగెను" అని చెప్పుటలో గొప్పతనము పొందుకొనును. అక్కడ ఉండిన గర్వమును చూచితివా? పాశ్చాత్య సంస్కృతిలో "అతడిని వెదకుతూ నేను వెళ్ళలేదు. అతడు వచ్చి నన్ను లాలించి నన్ను గెలుచుకొనెను" అని అమ్మాయి చెప్పును. అక్కడ కూడా గర్వమున్నది.

క్రైస్తవ సంస్కృతిలో మనము దీనత్వముతో "ప్రభువు మా యిరువురిని దగ్గరకు చేర్చెను. మేము ప్రభువును ప్రేమించుచున్నాము మరియు మేమిరువురుము ఆయన దృష్టిలో సమానము" అని చెప్పవలెను.

మీ యొక్క సంస్కృతుల యొక్క గర్వము కంటే మీరు పైకి వెళ్ళి క్రైస్తవులుగా ఉండవలెనని మీ ఇరువురిని నేను ప్రోత్సహించుచున్నాను. ప్రతి ఉదయము మీపాట "ఇదిగో ప్రభువు వచ్చుచున్నాడు" అనునదిగా ఉండి మీ ఇరువురు ఆయనయొక్క దీనులైన సేవకులుగా యుండవలెను. అప్పుడు మీ వివాహము నీరు పెట్టబడిన ఉద్యానవనము వలె యుండును.

గర్వముతో కలసి, స్వార్థము కూడా సంస్కృతులలో సాధారణమైన విషయముగా యుండును. ఒక పురుషుడు వివాహము కొరకు ఒక అమ్మాయిని చూచునప్పుడు, అతడు స్వార్థముతో ఆమె సౌందర్యము కొరకు మంచి అందమైన అమ్మాయిని చూచును. అలాగే ఒక అమ్మాయి వివాహము కొరకు ఒక అబ్బాయిని చూచునప్పుడు, ఆమె స్వార్థముతో ధనము గూర్చి ఒక ధనికుని చూచును. ఇది లోకమంతటా యదార్థమైయున్నది.

కాని క్రైస్తవ సంస్కృతిలో, నీవు ఒక వ్యక్తిని ప్రాథమికముగా అతడు దేవుని ప్రేమించి ఆయనను ఘనపరచు చుండుటను బట్టి ఎంచుకొందువు. అందువలన మీ ఇరువురిని నేను కోరునదేమనగా మానవజాతి యొక్క స్వార్థము కంటే పైకి ఎదగండి.

మీరిరువురు వ్యత్యాసమైన సంస్కృతులకు చెందిన వారు కాబట్టి, ఏ సంస్కృతి వేరొక దానికంటె ఏ విధముగాను ఉన్నతమైనది కాదని మీకు స్పష్టముగా చెప్పవలెనని అనుకొనుచున్నాను. తూర్పు దేశస్థులు పాశ్చాత్యుల కంటె ఉన్నతమైనవారను కొందురు, పాశ్చాత్యులు తూర్పుదేశస్థులకంటె ఉన్నతమైన వారమని తలంతురు. కాని వారిరువురు సరికాదు. క్రైస్తవ సంస్కృతి అన్నింటికంటె ఉన్నతమైనది మరియు దానిని అనుసరించమని దేవుడు మిమ్మును కోరుచున్నాడు.

ఒక మంచి ఉద్యానవనమును నాటుట ఎలాగు అని తెలుసుకొనుటకు నేను “గూగుల్”లో వెదికాను. దానికి ఐదు విషయములు నేను కనుగొంటిని.

## 1. వ్యాధులను తట్టుకొనే విత్తనములు ఉపయోగించుడి

వ్యాధులను అదుపుచేయుటకు మంచి పద్ధతి అది రాకుండా చూచుకొనుట. మనము మన నాలుకతో విత్తనము నాటుదుము. మీరు ఒకరితో ఒకరు మాటలాడుకొనినప్పుడు మీ మాటల ద్వారా వ్యాధులు వ్యాపించకుండాచూచుకొనండి. మీరు మాటలాడునప్పుడు వ్యాధులను తట్టుకొనే మాటలనే మాటలాడండి. కొన్ని వ్యాధులనుండి మొక్కలను కాపాడుటకు తరచు పురుగుల మందులు జల్లుచుండవలెను. మీఉధ్యానవనములో కలుపు మొక్కలు లేకుండా ఉండవలెనంటే మీ నాలుక గూర్చి జాగ్రత్త వహించు విషయములో మీరు నిర్దాక్షిణ్యముగా ఉండవలయును. మీ ఉధ్యానవనములో మీరు ఎప్పుడూ కలుపుమొక్కలు ఎదుగుటకు మీరు ఆవకాశమివ్వరని నేను ఆశిస్తున్నాను.

**2. నేలను ఎరువులతో బలపర్చవలెను**

మీకు సంతోషకరమైన వివాహజీవితము ఉండవలెనంటే ఒకరినొకరు ప్రోత్సహిచుకొనండి మరియు మెచ్చుకొను చుండండి. నేలలోనికి ఇటువంటి ఎఱువులను వేయుచుండండి. అప్పుడు మీకు నిజముగా మంచి పంటవచ్చును.

**3. బాగుపడని వ్యాధులుండిన మొక్కలు ఏమైనా ఉండినట్లయితే వాటిని నాశనము చేయండి**

ఇవి అదుపు చేయలేని మరియు వ్యసనముగా మారిన కార్యక్రమములు అనగా టి.వి.కి అతుక్కుని పోవుట వంటి వాటి గూర్చి చెప్పుచున్నది. నాశనము చేయండి, నేననేది టి.వి.ని కాదు, కాని దాని ముందు కూర్చుని వ్యర్థపరచే సమయమును. అటువంటి వాటినిగూర్చి అదుపులో ఉండండి. ఈ నియమము అదుపు చేయలేని వ్యాధుల గూర్చి చెప్పుచున్నది. నీవు వాటిని అదుపు చేయగలిగినట్లయితే అది మంచిది. కాని అటువంటి వ్యాపకములను అదుపు చేయుట ఎంతో ప్రాముఖ్యమైనది.

**4. వ్యాధి కలిగియున్న ఆకులను నీవు గమనించిన వెంటనే కత్తిరించివేయుము**

దీని అర్థము ఎదుటి వ్యక్తిని బాధించినట్లు నీవు గ్రహించగానే అది ఒక వ్యాధి కలిగియుండిన ఆకు – దానిని వెంటనే కత్తిరించి వేయుము. క్షమాపణ వెంటనే అడుగుము. మరియు వెంటనే క్షమించుము. అప్పుడు ఆ ఆకు కత్తిరించబడునట్లగును. లేకపోయినట్లయితే ఆ సమస్య తీవ్రమగును. ఇంకొక విషయము: ఆ వ్యాధి కలిగిన ఆకును పారవేయి. గతమును జ్ఞాపకముంచుకొనవద్దు.

**5. నీవు సరిగా సంరక్షింపగలిగిన వాటికంటె ఎక్కువ నాటవద్దు**

మొక్కలతో నింపివేయవద్దు. ఎక్కువగా నాటినట్లయితే మంచి గాలి ప్రసరన ఆటంకపరచును. మరియు కావలసిన సూర్యరశ్మి తగలకుండా ఆటంకపర్చును. దాని అర్థము నీవు రోజుకుండిన 24 గంటలలో అనేకమైన పనులు చేయుటకు ప్రయత్నించకూడదు. అట్లు చేసినట్లయితే మీ వివాహ ఉద్యానవనము నిర్లక్ష్యము చేయబడును. మరియు మీ కుటుంబము మీ ప్రాధాన్యతలో ఆఖరుదగును. 'ఉద్యానవనమనబడే' మీ కుటుంబము మీకు మొదటి ముఖ్యమైన విషయముగా ఉండవలెను. ఎక్కువ మొక్కలు నాటబడి ఉండుట తగినంగ సూర్యరశ్మి (దేవుని వెలుగు) తగలకుండా మరియు మంచిగాలి ప్రసరణలేకుండా (మీ ఇరువురి మధ్య మంచి సహవాసము) ఆటంకపరచును.

ఇవే లోకమంతటిలోని ఉద్యానవనములు గూర్చి దేవుడే చేసిన కొన్ని నియమములు (చట్టములు). గనుక మీ కుటుంబము మీకు మొదటి ప్రాధాన్యతగా ఉంచుకొనండి.

ఇప్పుడు పరమగీతము 4:16 చూపుదును.... ***"ఉత్తర వాయువూ ఏతెంచుము, దక్షిణవాయువూ, వేంచేయుము (ఉత్తర వాయువు చల్లగాను, దక్షిణ వాయువు వెచ్చగాను ఉండును) వ్యాపింపచేయుడి. నా ప్రియుడు తన ఉద్యానవనమునకు వేంచేయును గాక, తన కిష్టమైన ఫలముల నతడు భుజించును గాక".***

ప్రతి వివాహములో మనము చల్లని ఉత్తరపు గాలియైన కష్టపరిస్థితులు, మరియు వెచ్చని దక్షిణపు గాలియైన మంచి పరిస్థితులను ఎదుర్కొందుము. కాని యేసు ప్రభువు మనయొక్క శిరస్సుగా ఉండినప్పుడు మరియు మన జీవితములను ఆయన ఆదుపు చేయుటకు మనము ఒప్పుకొనినప్పుడు, మనము కష్టపరిస్థితులను లేక మంచి పరిస్థితులను యిబ్బందులు లేక సౌఖ్యమును ఎదుర్కొనినా ఈ రెండు గాలులు కూడా మన ద్వారా క్రీస్తు యొక్క సువాసనను వెదజల్లును.

లోకములో అట్లు చేయలేరు. లోకములో ప్రతి విషయము గూర్చి ఫిర్యాదు చేయుదురు. కష్టములు వచ్చినప్పుడు దేవునికి విరోధముగా కూడా ఫిర్యాదు చేయుదురు. లోకములో ప్రతి వారు కూడా దక్షిణ గాలియైన మంచి పరిస్థితులను అనుభవించగలరు. కాని ఉత్తరపుగాలియైన కష్ట పరిస్థితులను ఎదుర్కొనలేరు.

కాని క్రీస్తు యొక్క పెండ్లికుమార్తె కష్ట పరిస్థితులను మరియు మంచి పరిస్థితులను విజయోత్సాహముతో అనుభవించగలదు. మీ ఇద్దరూ, మరియు వివాహమైన వారందరూ ఈ విధముగానే ఉండగలరు.

చివరగా, ఇక్కడ ***"నా ప్రియుడు ఉద్యానవనమునకు వేంచేయును గాక, తన కిష్టమైన ఫలముల నతడు భుజించును గాక"***, అని చదువుదుము. కష్ట సమయములలో మీ విజయములు కేవలము దేవుడు చూచుట కొరకే తప్ప మీరు ఇతరులకు గొప్పగా చూపించుట కొరకు కాదు. ఇతరులు చూడలేని సమయములలో దేవుడు మీ జీవితమును రహస్య మందు చూచును. మరియు ఆయన తన యొక్క ఉద్యానవనము లోనికి వచ్చినప్పుడు, ఆయన హృదయమునకు సంతోషము కలిగించేది ఆయన ఎల్లప్పుడూ కనుగొనచుండవలెను.

దేవుడు మీ ఇరువురిని దీవించును గాక, ఆమేన్.

## అధ్యాయము - 4

# గృహము - దేవుని కొరకు ఒక పరిశుద్ధ స్థలము

### (సునీల్ (నా నాల్గవ కుమారుడు) మరియు అనుగ్రహ వివాహములో ఇవ్వబడిన సందేశము)

దేవుడు ఈ లోకమును తన మాటచే సృష్టించాడు కాబట్టి మన గృహము మరియు ఈ లోకములో నుండిన ప్రతి దాని విషయములో దేవుని మాట మన జీవితమునకు పునాదియై యున్నది. గనుక మనము దేవుని మాటను మాత్రమే మన యొక్క పునాదిగా ఉంచుకొనినట్లయితే, ఏది కూడా తప్పుగా వెళ్లదు.

నిర్గమ కాండము 25లో, దేవుడు మనుష్యునితో పాటుగా జీవించవలెననే ఆయన చిత్తమును మొదటిసారిగా బయలుపరచుటను మనము చూచుదుము. నిర్గమకాండము 25:8లో దేవుడు "నేను వారిలో నివసించునట్లు వారు నాకు పరిశుద్ధ స్థలమును నిర్మింపవలెను" అని చెప్పెను. అది దేవుని అగ్ని నిలిచియుండు ప్రత్యక్ష గుడారము (మందిరము) గూర్చినదై యుండెను. దేవుని మహిమ ఇశ్రాయేలీయులను లోకములో నుండిన ఇతరులందరికంటె వ్యత్యాసముగా గుర్తింప చేసెను.

గుడారము యొక్క కొలతలన్ని యివ్వబడెను కనుక, నిర్గమకాండములో మనము చదువు ప్రత్యక్ష గుడారము వంటి దానిని ఖచ్చితముగా అలాగే నిర్మించుట సులువే. మనము ఆ ప్రత్యక్ష గుడారము యొక్క ఖచ్చితమైన ప్రతి రూపమును తయారు చేయవచ్చును, కాని అందులో ఒక దానిని నఖలు తయారు చేయలేము - అది దానిమీద నిలచియున్న దేవుని మహిమ. ఆ ప్రత్యక్ష గుడారము యొక్క ఎంతో ప్రాముఖ్యమైన విషయము దేవుని మహిమ దానిపై నిలిచియుండుట. అది ఆయన జనుల మధ్యన ఆయన యొక్క సన్నిధి ఉన్నదనుదానికి సూచనయై యున్నది.

సునీల్ అనుగ్రహ ఇప్పుడు మీరు వివాహము చేసికొనుచున్నారు, మీకు ఎంతో ప్రాముఖ్యమైన విషయము మీ గృహమును దేవునికి పరిశుద్ధ స్థలముగా తయారు చేయుట, మీరు ఒకరి నొకరు సంతోష పర్చుకొనుటకు చూడవలసియున్నను, మీరు ఒకరి నొకరు సంతోష పర్చుకొను స్థలముగా చూడకూడదు. మీ గృహము ఇతరులకు దీవెనకరముగా నుండవలసియుండినను; అది కేవలము ఇతరులకు దీవెనకరముగా నుండునదిగా

యుండకూడదు, కాని అది ముఖ్యముగా దేవుని సన్నిధి అక్కడ ప్రత్యక్ష మవునదిగా యుండవలెను, మరియు యేసు ప్రభువు స్వంత యింటిలో ఉండునట్లు భావించ గలిగేదిగా యుండవలెను. ***"నేను నివసించుటకు నాకొక స్థలమును వారు తయారు చేయవలెను"*** అని దేవుడు చెప్పుచుండెను.

నేను మీ ఇరువురికి చెప్పవలయునను కొనినది:

ఆయన నివసించుటకు దేవునికి ఒక గృహమును నిర్మింపవలెనని దేవుడు మీకు ఆజ్ఞాపించుచున్నాడు.

మనము కొన్ని గృహములలోనికి వెళ్లినప్పుడు అక్కడ మనకు సౌకర్యముగా ఉన్నట్లు అనిపించదు. అయితే మరికొన్ని గృహములలోనికి వెళ్లినప్పుడు, మనము అందులో ప్రవేశించినప్పటినుండి, అది మనకు పూర్తిగా సౌకర్యముగా అనిపించును. ఈ అనుభవాన్ని వివరించుట కష్టము, కాని మనకందరకు అది తెలియును. ఒక క్రైస్తవ కుటుంబము యేసుప్రభువు స్వంతముగా సౌకర్యముగా నుండునట్లు అనుకొనేదిగా ఉండవలెను. దాని అర్థము ఆయన అక్కడ చూచే ప్రతి విషయమును గూర్చి సంతోషించగలిగేటట్లు ఉండవలెను. ఆయన నీవు చదివే పుస్తకముల విషయములో, నీవు తెప్పించుకొనే పత్రికల విషయములో, భార్య భర్తల మధ్య సంభాషణలు, నీవు మాట్లాడే విషయములు, నీవు టి.వి.లో చూచే ప్రతిదాని విషయములో సంతోషించగలిగి యుండవలెను. అనేక క్రైస్తవ గృహములలో, బైబిలు వాక్యములు వారి గోడలపై వ్రేలాడదీసి యుండును. కాని యేసుప్రభువు అక్కడ సౌకర్యముగా స్వంతమైనట్లుగా ఉండలేరు.

దేవుడు ఆదాము హవ్వలను ఎటువంటి గొప్ప ఉద్దేశముతో ఒక దగ్గరకు చేర్చాడో నీకు తెలుసా? ఒక తండ్రిగా వారి యెడల ఎటువంటి అద్భుతమైన ప్రణాళికలు ఉండెను. నేనొక తండ్రిని, మరియు నా కుమారుడు వివాహము చేసికొనుచుండగా ఈనాడు నేను ఎటువంటి ఉద్దేశము కలిగియున్నానో నాకు తెలియును. కాని దేవుడు ఆదాము హవ్వలను కలసియుండునట్లు ఒక దగ్గరకు తీసుకువచ్చినప్పుడు దేవుడు అనుకొనిన దానికి నేను అనుకొనేది ఒక చిన్న భాగము మాత్రమే. ఆయనకు ఎల్లప్పుడు మొదటి స్థానము కలిగియుండే ఒక చక్కని గృహమును వారు కలిగియుందురని ఆయన ఆశించారు. కాని ఎంత త్వరలో దేవుడు నిరుత్సాహము చెందెను. ఆయన వారి యెడల కోపించలేదు కాని, విచారించారు. ఈనాడు సమాధానములేని, కేవలము గొడవలు, తగవులుతో నుండిన అనేక క్రైస్తవ

కుటుంబములను చూచి దేవుని హృదయము ఇంకా ఎక్కువ విచారముతో నిండి యుండునని నేను నమ్ముచున్నాను. వారు యిబ్బందులలో నుండినప్పుడు మాత్రమే వారు ఆయన వైపు తిరుగుదురు. ఈలోకపు జనులు వారు ఏదైనా సమస్యలను ఎదుర్కొనినప్పుడు మాత్రమే దేవుని వైపు తిరుగుదురు. కాని క్రైస్తవులుగా మనము వ్యత్యాసముగా నుండవలెను. దేవుడు మన మేదైనా క్లిష్టపరిస్థితిలో నుండినప్పుడు ఫోన్ చేసే అత్యవసర సమయపు టెలిఫోన్ నంబరు కాదు. అట్లు కాదు. దేవుడు అన్ని వేళలా మన జీవితములలో సర్వముగా నుండవలసినవాడు.

మనమేదైనా యంత్ర సామాగ్రి కొనినప్పుడు మనకు యివ్వబడే "తయారీ దారుని సూచనలు" కలిగియుండే పుస్తకము వంటిది దేవుని వాక్యము. మనందరము ఏదైనా విద్యుత్తుతో పనిచేసే వస్తువును కొనినప్పుడు ఆ సూచనల పుస్తకములో నుండిన సూచనలను ఉన్నదున్నట్లు పాటించుటకు జాగ్రత్త కలిగియుందుము. నీవు కొనిన వస్తువుకు ఏదైనా సమస్య వచ్చి నీవు తయారీదారుని యొద్దకు తీసుకువెళ్లినట్లయితే, అతడు నిన్ను అడిగే మొదటి ప్రశ్న "తయారీ దారుని సూచనల పుస్తకములో ఉన్నదాని ప్రకారము ఖచ్చితముగా చేసారా?" అని అడుగును. వాస్తవానికి, చాలా గ్యారంటీ కార్డులపై, సూచనలను సరిగా పాటించక పోయినట్లయితే గ్యారంటీ చెల్లుబాటు అవ్వదని స్పష్టముగా వ్రాయబడియుండును.

దేవుని విషయములో నుండిన అద్భుత విషయమేమంటే, మన యొక్క చిక్కు పడిపోయిన జీవితముతో ఆయన యొద్దకు ఎప్పుడు వెళ్లినా, ఆయన అప్పటికిని దానిని బాగుచేయుటకు యిష్టపడును. ఆయన ఒక సంవత్సరపు గ్యారంటీ కాదు! అది జీవితకాలమంతా ఉండేది! నీ యొక్క విరిగిన జీవితముతో ఆయన యొద్దకు నీవు వచ్చినట్లయితే, దానిని ఆయన సరిచేయును. అది దేవుని విషయములో అద్భుతమైన విషయము – ఆయన ప్రేమ గలిగిన తండ్రి. నీయింటిని ఆయన కొరకు ఒక పరిశుద్ధ స్థలముగా తయారు చేయుమని నిన్ను అడుగునది ఒక ప్రేమ కలిగిన తండ్రి అని నీవు తెలిసికొనుట ఎంతో ప్రాముఖ్యమైయున్నది. ఆయన మన జీవితాల యెడల మొదటి దినము నుండి కూడా ఎంతో ఎంతో ఆసక్తి కలిగియున్నాడు మరియు యేసు ప్రభువు తిరిగి వచ్చు దినము వరకు మనము సంతోషముగా ఉండవలెనని ఆయన కోరుచున్నాడు.

నేను ఆ సంతోషము యొక్క చిన్న భాగమును నా యొక్క వివాహ జీవితములో నా భార్యతో కలసి ఎన్నో దశాబ్దాలు రుచి చూచితిని. ఎక్కడైతే యేసు నీ జీవితమునకు సర్వముగా

ఉండునో, ఎక్కడైతే నీ యింటిలో ప్రతీది యేసుకు సంతోషము కలిగిస్తుందా లేదా అనే దానిపై నిర్ణయింపబడుతుందో – నీవు డబ్బు ఖర్చు చేసే విధము, నీ సమయమును వెచ్చించే విధము మరియు నీవు ప్రతిదానిని చేసే పద్ధతి, నీవు ఎంతో అద్భుతముగా జీవింప చేసేదిగా ఉంటుందని నేను చెప్పగలను. నీవు అట్లు జీవించినట్లయితే, అప్పుడు నీవు నీ జీవితము చివరకు వచ్చినప్పుడు, లేక దానికి ముందు క్రీస్తు తిరిగి వచ్చినట్లయితే, నీవు ఆయన ముందు నిలువబడుదువు, ఆయన భళా, మంచిదాసుడా! అనును. అప్పుడు ఇతరులు నీ గూర్చి ఏమనుకొన్నారు అనేది లెక్కలోకి రాదు.

మానవుని యొక్క ఒక లక్షణము బయటకు కనబడు దానిని బట్టి తీర్పు తీర్చుటయై యున్నది. నా మట్టుకు నేను, ఒక అక్షరానుసారమైన వాక్యము ప్రకారము జీవించిన వాడిగా ఉన్నంత కాలము అట్లు చేసితిని. కాని దేవుడు చూచేది హృదయమని ఇప్పుడు ఎంతో స్పష్టముగా చూచుచున్నాను. మీ హృదయములు ఎల్లప్పుడు పవిత్రముగా ఉండవలెనని మీరు జ్ఞాపకముంచుకొనవలెనని నేను కోరుచున్నాను. మీ గృహము ఒక భవనమా లేక ఒక గుడిసా అనేది రెండవ విషయం– బయటకు కనబడునది రెండవ విషయముగా నుండును. మీ హృదయమును దేవుడు చూచును. కనుక మీ హృదయములు కలసి ఉండి దేవుడు నివసించుటకు ఒక పరిశుద్ధ స్థలముగా నుండునట్లు జాగ్రత్త పడుడి.

## సమాధానము ఎక్కడ ఉండునో

దేవుడు ఎక్కడ నివసించును? మొదటగా సమాధానముండిన ఒక ఇంటిలో, యేసు తన శిష్యులను బోధించుటకు వేరు వేరు స్థలములకు పంపినప్పుడు, సమాధానముండిన యింటి కొరకు చూడమని లూకా 10:5-7 లో ఆయన వారికి చెప్పెను మరియు వారు అటువంటి యింటిని కనుగొనినప్పుడు, వారు ఇంకొక యింటికొరకు చూడకుండా అక్కడే ఉండవలెను. ఆయన ఎందుకు అట్లు చెప్పారు? సమాధానముతో ఉండిన ఎన్నో గృహములను కనుగొనలేరని ఆయనకు తెలియును.

పోరాటములు లేని ఇంటిలో దేవుడు నివాసము చేయును. అసలు భర్తలు భార్యలు దేనికొరకు పోరాడుదురు? ఎక్కువగా ఏవో వస్తు సంబంధమైన విషయములు గూర్చి – ఏదో లోకసంబంధమైన విషయము, అనుకొనినట్లు జరగక పోయినందున. ఈ లోకములో పరిస్థితులు అనుకొనినట్లు జరుగవు. కాని పరిస్థితులు అనుకొనినట్లు జరుగక పోయినప్పుడు, పాపము ఒక్కటే తీవ్రమైన విషయము. మిగిలిన అన్ని విషయములు రెండవ స్థానములో

వచ్చేవి మరియు ప్రాముఖ్యత లేనివి. మీరిపుడు దీనిని స్పష్టముగా చూచెదరని అనుకొనుచున్నాను. పాపము ఒకటే తీవ్రమైన విషయము. మీకు ఎప్పుడైనా ఈలోక విషయములను గూర్చి కోపము వచ్చి ఒకరితో ఒకరు మాట్లాడు కొనక పోయినట్లయితే, అది దేవుని హృదయమును బాధపర్చును. ఈ కొద్ది జ్ఞానమును మీతో పంచుకొననియ్యండి. పాపాన్ని ద్వేషించండి – అదొక్కటే మీ యొక్క వివాహమును నాశనము చేయగలుగును.

మీ గృహము దేవునికి పరిశుద్ధ స్థలమని జ్ఞాపకముంచు కొనండి. మరియు నీ గృహములో నుండిన సమాధానమును ఏ విషయమైనా కలవరపరచినట్లయితే, అది ఒక పరిశుద్ధ స్థలముగా ఉండదు. దేవుడు మీపై కోపిస్తాడని గాని శపిస్తాడని గాని మీకు చెప్పుట లేదు. అట్లు కాదు. ఆయన ఎప్పుడూ మిమ్ములను శపించడు లేక మీపై కోపించడు. కాని ఆయన సంతోషించలేడు. మరియు మీ గృహములో మొదటి రోజు నుండి యేసు సంతోషముగా ఉండాలని మీరు కోరుకొనుచున్నారని నేను నిశ్చయముగా నమ్ముచున్నాను.

***మీరు చేసే ప్రతి విషయములో ప్రభువా, మనుష్యులు మా గూర్చి సంతోషించుచున్నారా లేదా అను దాని విషయములో మేము ఆసక్తి కలిగిలేము. నీవు సంతోషముగా ఉన్నావా? మా జీవితములలో, మా యొక్క ఆలోచనలలో లేక మా యొక్క ఒకరి యెడల ఒకరి కుండిన వైఖరిలో దేనివలనైనా మిమ్ములను సంతోషము లేకుండా చేయుచున్నామా? మా గృహములో మీరు సంతోషముగా ఉండవలెనని మేము కోరుకొనుచున్నాము. మా జీవితములలో ప్రతి విషయము ఇది ప్రభువునకు సంతోషము కలిగించునా? అను ప్రశ్నతో సరిచూచుకొందుము, అని మీరు చెప్పవలెనని నేను ప్రార్థించుచున్నాను.***

అప్పుడు మీ గృహము ఎట్లుండునో మీరు ఊహించగలరా? అప్పుడు దేవుడు గుడారముపై ప్రకాశింప చేసిన మహిమయే అది కలిగియుండును. మీ గృహము ద్వారా జనులు జీవముగల దేవుని యొద్దకు ఆకర్షింపబడుదురు.

ఎక్కడైతే భార్య భర్తలు ఇద్దరు సమాధానము కొరకు వారి హక్కులను విడిచిపెట్టుటకు యిష్టపడుదురో అక్కడ దేవుడు నివాసము చేయును. ఒకసారి ఒక యౌవన దంపతులు వారి యొక్క రైలు ఎక్కుటకు వెళ్లుచు నా యొద్దకు వచ్చి బ్రదర్ జాక్, మాకు రెండు నిమిషాల్లో ఏదైనా హెచ్చరిక యివ్వగలరా? అని అడిగారు. దానికి నేను "తప్పకుండా, అది: ఎల్లప్పుడు ఒకరినొకరు క్షమాపణ అడుగుటకు సిద్ధముగా ఉండండి, మరియు ఎల్లప్పుడు ఒకరి నొకరు క్షమించుటకు సిద్ధముగా ఉండండి" అని చెప్పాను.

నీవు ఏదొక తప్పు చేసినవెంటనే క్షమాపణ అడగుటకు మరియు ఎదుటి వ్యక్తి క్షమాపణ అడిగిన వెంటనే క్షమించుటకు సిద్ధపడి యుండినట్లయితే, నీ గృహము ప్రతిదినము సమాధానకరమైన గృహముగా యుండునని నేను వ్రాసి యివ్వగలను.

మీ యిల్లు అట్లుండును కాని మీరు ఈ విషయములో చాలా సునిశతముగా యుండవలెను. మీ కాలిలోనికి ఒక ముల్లు గుచ్చుకొనినట్లయితే, దానిని తీయుట కొరకు ఒక క్షణము కూడా ఆలస్యము చేయవు. అదే విధముగా నీ హృదయములో ఏదొక కలవరాన్ని గమనించిన వెంటనే ఒక్కమారుగా దానిని తీసివేయాలి. అదొక ముల్లు అది నిన్ను నాశనము చేయును. అది నీ కాలిని ఏ ముల్లు పాడు చేయనంతగా నీ హృదయమునకు రోగము కలుగజేయును. ఎటువంటి ఖర్చయినా సమాధానమును వెంటాడుము. దాని కొరకు నీవు డబ్బునైనా లేక దేనినైనా కోల్పోవుటకు వెనుకాడవద్దు. అవి సమాధానమంతటి ప్రాముఖ్యమైనవి కాదు. మీరు సమాధానమును మరియు డబ్బును ఒక త్రాసులో పెట్టి తూచినట్లయితే, సమాధానము డబ్బు కంటే ఎంతో ఎక్కువ బరువు ఉండునట్టు మీరిరువురు గ్రహించవలెనని ఆశిస్తున్నాను. దానిని జ్ఞాపకముంచు కొనండి.

ఒక రోజున నీ యింటిలో ఏదో సరిగా జరుగలేదా? వంట మాడి పోయినదా? ఫర్వాలేదు. వంట మాడిపోవుట వలన ఒక భోజనము చేయకపోయినట్లయితే ఏమవుతుంది. అది నిన్ను బాగా పనికివచ్చే వానిగా మరియు ఆరోగ్యవంతునిగా యుండి మరియు బహుశా ఇంకా ఆత్మీయమైన వానిగా చేయును! నీవు దాని గూర్చి కోపపడినట్లయితే, సాతాను విజయం పొందును.

దేవుడు స్థాపించిన మొదటి కుటుంబమునకు ఏమైనదో గుర్తు తెచ్చుకొనండి. ఆదాము హవ్వల మధ్యకు వచ్చుటకు అపవాది ప్రయత్నిస్తూ ప్రక్కలనే వేచియుండేవాడు మరియు అతడు జయము పొందెను. యోబు మరియు అతడి భార్య మధ్యకు వచ్చుటలో కూడా అతడు జయము పొందెను. మరియు ఇస్సాకు రిబ్కా మధ్యకు వచ్చుటలో కూడా అదే జరిగెను.

భార్య భర్తల మధ్యకు సాతాను వచ్చుట ఎన్నటికీ దేవుని చిత్తము కాదు. గనుక మీకు అట్లు ఎప్పటికి జరుగకుండును గాక. దేవుడు మీ గృహము గూర్చి ఎల్లప్పుడు సంతోషించును గాక మరియు అన్నివేళలా సమాధానము ఆయన అనుగ్రహించును గాక.

## భర్త మరియు భార్య ఎక్కడ విరిగి నలిగి యుందురో

నేను చెప్పదలచు కొనిన రెండవ విషయము యెషయా 57:15లో ఉన్నది: ***"నేను మహోన్నతమైన పరిశుద్ధ స్థలములో నివసించువాడను.... అయినను వినయముగల వారి యొద్దను దీనమనస్సు గలవారి యొద్దను నివసించుచున్నాను"***. దేవుడు ఆత్మలో విరిగి నలిగిన వారి యొద్ద నివసించును. ఒక విరిగిన వ్యక్తికి **తన యొక్క లోటు మరియు వైఫల్యము** గూర్చి ఇతరుల నెవ్వరికైనా తెలిసిన దాని కంటె తన గురించి తనకు బాగుగా తెలియును. లోకమంత ఇతరుల యొక్క వైఫల్యములు తెలిసిన జనులతో నిండియున్నది. ఈనాటి సగటు కుటుంబములలో ఇతరుల గూర్చి మరియు వారి కుటుంబము గూర్చిన సంభాషణలే ఎక్కువగా యుండును. మనము యితరులలో తప్పిదములను త్వరగా పట్టుకొందుము. కాని తరచుగా, వారిలో నుండిన మంచి విషయములను చూడము. దీని విషయములో మన మందరము దోషులము. నా వరకు నేను ఈ విషయము గూర్చి గతములో దోషిని, కాని దేవుడు ఈ చెడును గూర్చి నాకు వెలుగు నిచ్చెను, దానిని బట్టి నేను పశ్చాత్తాపపడితిని.

యితరులపై రాళ్లు వేయుటకు మనకెవరికి హక్కులేదు, ఎందుకనగా మనమే దేవుని యొక్క కృప ద్వారా రక్షింపబడిన పాపులము. కాని అదే పాపమును మరల మరల ముఖ్యముగా ఇతరుల యొక్క తప్పిదములను గూర్చి మాట్లాడే పాపమును తిరిగి చేయకుండా ఉండేవారుగా యుండునట్లు నిరీక్షించుదుము. మనందరకు స్నానాలగదిలో వాడుకొనే అద్దమునకు మోటారు వాహనముకు వెనుక వచ్చే బండ్లను చూచుటకు ఏర్పాటు చేయబడిన అద్దమునకు మధ్య నుండిన వ్యత్యాసము తెలియును. స్నానాల గదిలో అద్దములో మన ముఖమును మనము చూచుకొనవచ్చును. మోటారు వాహనము కుండే అద్దములో మనము వేరొకరి ముఖమును చూచెదము. దేవుని వాక్యము అద్దము వంటిదని యాకోబు 1:23-25లో చెప్పుచున్నది. కాని అది స్నానాల గదిలో ఉండే అద్దమా లేక మోటరు వాహనములకు అమర్చిన అద్దమా? అందులో ఎవరి ముఖమును చూడవలెనని అనుకొనుచున్నావు. ఇంకొకరికి బోధించుట కొరకు నీవు వాక్యము లోనికి చూచుచున్నావా? లేక **నీవు** విధేయత చూపని దానిని దేనినైనా చూచుచున్నావా **"గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము"** అని హెబ్రీ 10:7లో చెప్పబడినది.

నా జీవితములో ఎన్నో సంవత్సరములు దేవుని వాక్యమును ఇతరులకు బోధించుటకు వచనములను వెదకుచు డ్రైవింగ్ మిర్రర్ లోనికి చూస్తున్నట్లు బుద్ధిహీనముగా గడిపితిని. ఆ

సంవత్సరములలో నేను సంతోషము లేకుండా ఉండేవాడిని, ఇతరులను కూడా అటువంటి బంధకాల్లోనికి దింపితిని. కాని దానంతటినుండి నేనిప్పుడు విడుదల పొందితిని. ఇప్పటికిని నాకుండిన ఒప్పుదలలు నాకున్నవి, కాని వాటిని యితరులపై రుద్దను. వాటిని యితరులతో పంచుకొందును, కాని వారిపై ఎప్పుడు రుద్దను, అది నాకు సంబంధించిన పనికాదు. నేను దేవుని ముఖము ఎదుట మాత్రమే జీవించవలెను.

ఇప్పుడైతే ఈ అద్భుతమైన సత్యమును తెలుసుకొంటిని. అది దేవుడు నా కిచ్చినంత వెలుగు వేరొకరికి లేక పోవచ్చును. ఈ సత్యము గత 20 సంవత్సరములు కంటె ఎక్కువగా నాకు ఎంతగానో సహాయము చేసినది. దానికి ముందు నా చుట్టూ ఉండిన ప్రతి ఒక్కరికి పాపము గూర్చి నాకుండిన వెలుగు మరియు గ్రహింపు ఉండవలెని ఎదురు చూచేవాడిని. కాని ప్రతి యొక్క వ్యక్తికి కొంత వెలుగు మరియు గ్రహింపు మాత్రమే యుండునని గడచిన సంవత్సరాలలో నేను కనుగొంటిని. మరియు మహోన్నతుడైన దేవుడు ప్రతి ఒక్కరు ఇంకొకరికి ఉండిన వెలుగు ప్రకారము కాక వారికి ఉన్నటువంటి వెలుగు ప్రకారము జీవించవలెనని ఎదురు చూస్తున్నారు. దేవుడు మనకెంత వెలుగు యిచ్చెనో మనకు తెలియును. కాని ఎదుటి వ్యక్తికి దేవుడు ఎంత వెలుగిచ్చెనో మనకు తెలియదు. గనుక మనము కనికరము కలిగియుండవలెను.

**(ఈ సమయములో వీడియో లైటు కనక్షన్ తప్పి పోవుటవలన ఆరిపోయినది.)** వెలుగు ఎట్లు పోయినదో చూచారా! అది ఒక ఉదాహరణ. కొందరు మంచి వెలుతురులో వస్తువులను బాగుగా చూడగలరు, మరికొందరు తక్కువ వెలుతురులో చూడగలరు. వీడియో లైటు పోవుట ద్వారా ఇప్పుడు మన కన్ను యెదుట ఈ ఉదాహరణ మనకు ప్రదర్శించి చూపుట దేవుని యొక్క మంచితనమై యున్నది.

కనుక సునీల్: కొన్ని విషయములలో అనుగ్రహకు నీకుండినంత వెలుగు ఉండకపోవచ్చునని గుర్తించు.

మరియు అనుగ్రహ: కొన్ని విషయములలో సునీల్‌కు నీకుండినంత వెలుగు ఉండకపోవచ్చునని గుర్తించు.

మీరు ఎవరికి వారు మీకుండిన వెలుగు ప్రకారము జీవించవలసి యున్నది. మరియు ఇతరులు ఆమెకు లేక అతడికి ఉండిన వెలుగు ప్రకారము జీవించుటకు వదిలివేయవలెను.

ఒక ఆరవ తరగతి విద్యార్థికి రెండవ తరగతి విద్యార్థికంటె ఎక్కువ తెలియును. గనుక ఆరవ తరగతి విద్యార్థి తనకు తెలిసినంత రెండవ తరగతి విద్యార్థికి కూడా తెలియునని అనుకొంటే అది బుద్ధిహీనత.

మరియు నేను, నాకు 65 సంవత్సరములప్పుడు, దేవుని మార్గముల విషయములో నాకుండిన వెలుగు మరియు గ్రహింపును ఒక 26 సంవత్సరముల వయసుండిన వానికి ఉండవలెనని ఎదురు చూచినట్లయితే, అప్పుడు నేను బుద్ధిహీనుడనవుదును. కాని నేను బుద్ధిహీనుడుగా నుండను. అనేక మంది క్రైస్తవులు బుద్ధిహీనులు. వారు ముప్పై సంవత్సరములలో సంపాదించుకొనిన జ్ఞానమును ఇతరులు ఒక సంవత్సరములో పొందుకొనవలెనని చూచుదురు.

ఈ యవ్వన దంపతులు ఎంత జ్ఞానము కలిగియుందురని నేను అనుకొందును? ఇరువది సంవత్సరములుండిన వారిలో ఎంత జ్ఞానముండునో అంతే ఉండును.

మరియు సునీల్, అనుగ్రహ: మీకు ప్రోత్సాహము కలుగుటకు ఒకటి చెప్పెదెను: నేను మీ వయసులో ఉన్నప్పటి కంటె మీరు పదివంతులు తక్కువ బుద్ధిహీనమైన పనులు చేయుటకు అవకాశమున్నది! దానిని బట్టి మీరు ప్రోత్సాహపడుదురని నేను అనుకొనుచున్నాను. కాని దేవుడు నా యెడల కనికరము కలిగియుండెను మరియు ఎన్నో పొరపాట్లుండినా కూడా ఆయన నన్ను ప్రోత్సాహపరిచెను.

మీ ఇరువురికి తండ్రిగా ఒకటి చెప్పుదును. మరియు దీనితో పాటుగా అనుగ్రహ, నేను నీయొక్క మామను కాను. నేను ఇప్పుడు ధర్మశాస్త్రము క్రింద లేను, కాని కృప క్రింద యుంటిని, కాబట్టి నేను కోడలు (చట్టమందు కుమార్తె ) ను కలిగియుండనని, కాని కుమార్తెను కలిగియుందును అని చాలా కాలము క్రితమే నేను నిశ్చయించుకొంటిని. నీవు ఈ విషయములో రాబోవు సంవత్సరములో నేను నిన్ను కుమార్తెగా చూచుచున్నానా లేక కోడలిగా చూచుచున్నానో పరీక్షించి చూడవచ్చును. మరియు ఈ విషయములో నేను ఎక్కడైనా తప్పిపోయినట్లయితే, నేను నిన్ను ఒక కుమార్తె వలె చూచుదును అని ఈ రోజు చెప్పిన విషయమును జ్ఞాపకము చేయుము. నేను అట్లు చూచుదును.

ఒక తండ్రిగా మీ ఇరువురికి చెప్పదలచుకొన్నది, మీలో ఎవరికి నాకుండిన వెలుగు లేక జ్ఞానము ఉండునని నేనెప్పుడు అనుకొనను. మీకు నాకుండినంత జ్ఞానము,

మీరు 65 సంవత్సరముల వయసు వచ్చినప్పటికంటె ముందు – బహుశా మీకు 45 సంవత్సరములు వచ్చునప్పటికి వచ్చునను కొనుచున్నాను. మరియు మీకు 65 సంవత్సరములు వయసు వచ్చునప్పటికి నాకు ఇప్పుడు ఉండిన దానికంటె మరెంతో జ్ఞానము కలిగియుందురని అనుకొనుచున్నాను.

వారు 40 సంవత్సరములలో సంపాదించిన జ్ఞానము మీకు ఇప్పుడు ఉండవలెనని అనుకొను వారినెవరినైనా కలుసుకొనినప్పుడు, వారిని పట్టించుకొనవద్దు. నిజమైన దేవుని సేవకుడు గ్రుడ్డి మరియు చెవిటివానిగా నుండునని యెషయా 42:19లో ఒక చక్కని వచనము చెప్పుచున్నది. మీ చుట్టూ నుండు వారి అభిప్రాయములకు గ్రుడ్డి వారుగా మరియు చెవిటివారుగా ఉండండి. ఆ వచనము నాకు ఎంతగానో సహాయపడినది. అది మీకు కూడా సహాయపడును. మీరు మీ చుట్టూ ఉండిన జనుల అభిప్రాయములకు మీరు గ్రుడ్డి మరియు చెవిటి వారుగా నుండినప్పుడు మాత్రమే, మీరు దేవుని దృష్టి యెదుట ఆయన సేవకులుగా యుందురు.

కనుక నీలో నుండిన తప్పు ఏమిటో వెదకు అంతేకాని నిన్ను విమర్శించే వారిలో కాదు. నిన్ను విమర్శించుట ద్వారా ఇతరులు వారిని నాశనము చేసుకో దలచినట్లయితే, వారిని వారు నాశనము చేసికోనివ్వు. కాని నన్ను నేను అట్లు నాశనము చేసుకోనివ్వనని ఎన్నో సంవత్సరముల క్రితమే నేను నిశ్చయించుకొంటిని. నా యవ్వన ప్రాయములో ఎన్నో బుద్ధి హీనమైన పనులు చేసియున్నాను. అయితే ఇప్పుడు నేను కొంచెము జ్ఞానము కలిగియుంటిని. పౌలు **"నేను చిన్నవాడనైయున్నప్పుడు, నేను చిన్న వానివలె ప్రవర్తించితిని, చిన్నవాని వలె మాటలాడితిని, చిన్నవానివలె నడచుకొంటిని. ఇప్పుడు పెద్దవాడనైతిని, చిన్నవాని పనులు మానివేసితిని"** అని చెప్పెను (1 కొరింథీ 13:11).

మీరిరువురు కూడా వేగముగా ఎదుగవలెనని కోరుచున్నాను.

## భర్త భార్య ఎక్కడ పరిశుద్ధముగా యుందురో

భర్త భార్య పరిశుద్ధముగా ప్రతిదినము నడచిన చోట దేవుడు నివాసము చేయును.

**"ఆ మందిరమును గూర్చిన విధి యేదనగా పర్వతము మీద దానికి చేరికైన స్థలమంతయు అతి పరిశుద్ధము"** అని యెహెజ్కేలు 43:12లో చెప్పబడినది.

ప్రత్యక్ష గుడారము మూడు భాగములుగా ఉండును. అవి ఆవరణము, పరిశుద్ధ స్థలము మరియు అతి పరిశుద్ధ స్థలము. ఆ మూడింటిలో అతి పరిశుద్ధ స్థలము అతి చిన్నది.

కాని క్రొత్త నిబంధనలో ఆవరణము, పరిశుద్ధ స్థలము అనేవి లేనట్లుగా మనము చదువుదుము. ఆ స్థలమంతా కూడా అతి పరిశుద్ధ స్థలమే. దాని అర్థము క్రొత్త నిబంధన ప్రకారము దేవుని మహిమ ప్రత్యక్ష గుడారములో వలె ఒక మూలన కాకుండా ఆ స్థలమంతా ఆవరించియుండును.

దాని అర్థము మీ జీవితము ఒక ఆదివారము కాకుండా అన్ని వేళలా ప్రతిదినము పరిశుద్ధముగా యుండవలెను.

మీరు బైబిలు చదువుచున్నప్పుడు మాత్రము కాక, ఏమి చేయుచుండినా మీరు పరిశుద్ధముగా ఉండవలెను. మీ జీవితములో మరియు మీ గృహములో ప్రతిమూల పరిశుద్ధముగా యుండవలెను. మరియు పరిశుద్ధత అనగా ఏవో కొన్ని మతపరమైన ఆచారములను పాటించుట కాదు, కాని మీకుండిన వెలుగు ప్రకారము దేవునికి సంతోషము కలిగించని ప్రతి దానిని చేయకుండుటై యున్నది. ఇది మీ ఇరువురి జీవితములో యదార్థమగును గాక.

దేవునికి మీ ఇరువురి జీవితములు గూర్చి అద్భుతమైన ప్రణాళికలు ఉన్నవి. దేవుడు మొదట ఆదామును చేసినప్పుడు, హవ్వలేదు. దేవుడు ఆదాము యొక్క నాసికా రంధ్రములలోనికి జీవవాయువును ఊదగా ఆదాము కన్నులు తెరచి, మొదట చూచినది దేవునిని. సునీల్, నీ జీవితములో ప్రతి దినము నీవు చూడవలసిన మొదటి వ్యక్తి దేవుడని నేను ఆశిస్తున్నాను.

అప్పుడు దేవుడు ఆదాముకు నిద్ర కలుగజేసి ఒక ప్రక్కటెముకను తీసి హవ్వను చేసెను. హవ్వ కన్నులు తెరచి చూచినది కూడా దేవునిని. అనుగ్రహ, నీ జీవితములో కూడా ప్రతి దినము నీవు చూడవలసిన మొదటి వ్యక్తి దేవుడని నేను ఆశిస్తున్నాను.

ఆమె దేవుని చూచినప్పుడు ఆదాము అను మనుష్యుడు ఉండెనని కూడా తెలియదు. దాని తరువాతనే దేవుడు హవ్వను ఆదాము యొద్దకు తీసుకువచ్చి “ఇప్పుడు మీరు ఇరువురు వివాహము చేసికొనండి” అని చెప్పెను. వారిరువురు దేవుని మొదట చూచినందుచేత అప్పుడు వారు ఒకరి నొకరు నిజముగా ప్రేమించుకొనిరి. వివాహ జీవితమందు ప్రేమలో కొనసాగుటకు రహస్యము అది – అది ఇరువురు మొదట దేవుని చూడవలెను.

దేవుడు ఆదాముకు చేసినదే, సునీల్, ఆయన నీకును చేయును. 26 సంవత్సరముల క్రితము నీవు పుట్టినప్పుడు, నీ తల్లిదండ్రులుగా మేము సంతోషించితిమి.

కాని దేవునికి నీ పుట్టుక గూర్చి ఆ దినమునకు ఎంతో ముందుగానే తెలియును. మీ అమ్మ నేను వివాహము చేసికొనక ముందే నీ పేరు జీవగ్రంథములో వ్రాయబడినది. అద్భుతమైన విషయమేమిటంటే, నీవు పుట్టక మునుపే దేవుడు మీ వివాహము గూర్చి కూడా ప్రణాళిక వేసెను. గనుక, నీవు పుట్టిన కొద్ది సంవత్సరముల తరువాత నీకు గాని అనుగ్రహకు గాని తెలియని ఒక ప్రణాళికతో దేవుడు ఒక చిన్న ఆడపిల్లను భారతదేశపు వేరొక భాగములో పుట్టునట్లు సంకల్పించారు. దేవుడు గొప్ప పెండ్లి సంబంధములను చూచేవాడు మరియు మీ ఇరువురు గూర్చి అద్భుతమైన ప్రణాళికను కలిగియున్నాడు. అయితే దాని గూర్చి మీ ఇరువురిలో ఏ ఒక్కరికి ఏమీ తెలియదు. మరియు ఈ అమ్మాయి ఎదుగుచుండగా, ఆమె గూర్చి దేవుని మనసులో ఎప్పుడూ నీవు ఉన్నావు. అప్పుడు ఒక రోజున, సరిగా ఆదాము హవ్వలను ఆయన ఎట్లు కలిపితిరో అదే విధముగా మిమ్ములనిద్దరినీ ఆయన తీసుకువచ్చి కలిపియున్నాడు. దేవుడు మీ యెడల ఎంత మంచిగా ఉన్నాడు.

గనుక మీరు మీ గృహమును ఒక పరిశుద్ధ స్థలముగా కట్టుదురని మరియు దానిని బట్టి మీ జీవితము గూర్చి దేవుడు నిజముగా సంతోషించవలెనని మీ ఇరువురి గూర్చి నా ప్రార్థన.

దేవుడు మీ ఇరువురిని దీవించును గాక  ఆమేన్.

## English Books By Zac Poonen

1. A Good Foundation
2. A Heavenly Home
3. A Spiritual Leader
4. Amazing Facts
5. Beauty For Ashes
6. Fifty Marks Of Pharisees
7. Finding God's Will
8. Gaining God's Approval
9. God – Centered Praying
10. Know Your Enemy
11. Knowing God's Ways
12. Living As Jesus Lived
13. Needed Men Of God
14. New Wine In New Wineskins
15. One Body In Christ
16. Practical Discipleship
17. Principles Of Serving God
18. Secrets Of Victory
19. Sex, Love & Marriage
20. The Day Of Small Beginnings
21. The Final Triumph
22. The Full Gospel
23. The Lord And His Church
24. The New Covenant Servant
25. The Purpose Of Failure
26. The Real Truth
27. The Supreme Priorities

## English Books By Annie Poonen

28. A Girl's Viewpoint
29. God Made Mothers
30. Women Why Are You Weeping?
31. Encouragement For Mothers

# జీవపు మాటలు

## (మాస పత్రిక)

ప్రస్తుత దినములలో క్రైస్తవులను ఆత్మీయముగా బలపరుచుటకు మరియు క్రీస్తు శరీరమనే సంఘముగా కట్టబడుటకు అవసరమైన సందేశములను, తెలుగులోనికి అనువదించి ప్రతినెల **'జీవపు మాటలు'** అను మాసపత్రికను ప్రచురించుచున్నాము. ఈ సందేశములు సహో॥ జాక్ పూనెన్ గారు మరియు ఇతర దైవజనుల చేత వ్రాయబడినవి.

సంవత్సర చందా రూ. 60/-

**'జీవపు మాటలు'** అను మాసపత్రిక యొక్క గత సంవత్సరముల సంచికలన్నీ పుస్తకముల రూపములో ప్రచురించబడ్డాయి.

**'జీవపు మాటలు'** అను మాసపత్రిక మరియు తెలుగులోనికి అనువదించిన జాక్ పూనెన్ గారి పుస్తకములు, ఆడియో వర్తమానములు (**MP3**), వీడియో వర్తమానములు (**DVD**) మా వద్ద లభించును. కావలసిన వారు ఈ క్రింది చిరునామాను సంప్రదించగలరు.


**క్రిస్టియన్ ఫెలోషిప్ చర్చ్**

ఇంటి.నం.12-2-827/19, కాంతినగర్ కాలనీ,

మెహిదీపట్నం, హైదరాబాదు-500 028.

సెల్. 92904 94324

**e-mail: jivapumaatalu@gmail.com**